http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

బుధవారం 4 డిసెంబర్ 2024

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad










# అగ్నిధార

http://www.agnidharanews.com

నిజాల నిప్పు కణిక

బుధవారం 4 డిసెంబర్ 2024

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad



## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828


# ఏడాది ఘనమా...
# గణమా?




## సూపర్ అంటున్న అధికార పార్టీ..

## ఫెయిల్యూర్ స్టోరీస్ అంటున్న ప్రతిపక్షాలు

*రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచింది. ఏడాది పాలనలో సాధించిన రికార్డులు అన్నీ ఇన్నీకావు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వాలు చేయని పనులు చేసి చూపించింది. అన్నింటిలో ముఖ్యంగా చెప్పుకోదగినది. 40 సంవత్సరాల తర్వాత ఆక్రమణలు పూర్తిగా నిలిపివేశారు. చెరువుల పునరుద్ధరణ చాలా కీలకమైన అంశం. 50 ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన మూసీ నది పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇచ్చింది. వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కొనేలా భవిష్యత్తుకు తగ్గట్టుగా మౌలిక వసతుల రూపకల్పన చేపట్టిన దేశంలో ఫస్ట్ నగరం హైదరాబాద్.భారతదేశంలో తొలి పరిశ్రమ ఆధారిత నైపుణ్య విశ్వవిద్యాలయం. దక్షిణ భారత్‌లో అతిపెద్ద క్రీడల విశ్వవిద్యాలయంతోపాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగానికి ఉచిత విద్యుత్, రైతులకు 247 విద్యుత్ సదుపాయం వంటివి ఇందులో కీలకమైనవిహైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ బస్సులను పూర్తిగా తొలగించింది. 3,000 వేల విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టడం మరో అంశం. బాపూఘాట్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద గాంధీ విగ్రహం, 200 ఎకరాల గాంధీ స్మారక నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.*

---

# ఖబర్దార్.. తెల్చుకుందాం రండి



- కిషన్‌రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాస్ సవాల్
- రీజనల్ రింగ్ రోడ్డుకు రూ.35 వేల కోట్లు కావాలి
- మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెస్తారో కిషన్‌రెడ్డి చెప్పాలి
- అడిగారు. తాగునీటి ప్రాజెక్టులకు రూ.7 వేల కోట్లు కావాలి.. ఎన్ని తెస్తారో చెప్పాలి

హైదరాబాద్

ఢిల్లీ సహా పలు నగరాలు కాలుష్య కాసారంగా మారాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మరో పదేళ్లు విస్మరించామంటే హైదరాబాద్ కుడా అలాగే అవుతుందని చెప్పారు. వాన పడితే రోడ్లన్నీ వరదమయం అవుతున్నాయని చెప్పారు. రోడ్ల పక్కన వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో వర్షానికి ట్రాఫిక్ నరకం లేకుండా ప్రణాళికలు చేస్తున్నట్లు వివరించారు. చెరువులు, - మిగతా3లో



## సీఈసీ, ఈసీ నియామకాలపై పిటిషన్ బెంచ్ నుంచి తప్పుకున్న సీజేఐ జస్టిస్ ఖన్నా..!

- సెక్షన్-7 అమలుపై స్టే విధించాలంటూ ఓ ఎన్జీవో సహా ఇతర సంస్థలు పిటిషన్‌ను దాఖలు
- శీతాకాలం విరామం తర్వాత కేసును సుప్రీంకోర్టులోని మరొక బెంచ్ విచారిస్తుంది
- అప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం సహా స్వచ్ఛంద సంస్థలు స్పందన చెప్పాలి

## లాభాల ట్రాక్‌లో ఆయిల్ పామ్ తోటలు!



- రూ. 20413 చేరిన టన్ను గెల ధర
- ఒక ఏడాదిలోనే రూ 7000, పెరిగిన ధర.
- ఏడాదికి ఎకరానికి ఒక లక్ష రూపాయలు గ్యారంటీ ఆదాయం
- ఎకరం సాగుకు రూ 50000, వరకు రాయితీ ఇస్తున్న ప్రభుత్వం.
- సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కన్నా ఆయిల్ పామ్ రైతే ధైర్యంగా ఉండొచ్చు
- మంత్రి తుమ్మల

హైదరాబాద్

రాష్ట్రము లో ఆయిల్ పామ్ సాగు రైతులకు బంగారు పంటగా మారింది ధర పెరగడంతో పాటు ప్రభుత్వం నుండి సబ్సిడీలు అందుతుండడం తో ఆయిల్ పామ్ సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఒకసారి దిగుబడి ప్రారంభం అయితే క్రమం తప్పకుండా ఆదాయం వస్తుండడం, కూలీలు మరియు కోతుల సమస్య లేకపోవడం తో క్రమం గా ఆయిల్ పామ్ సాగు పెరుగుతుంది. - మిగతా3లో

# ప్రజా పాలనాకు ఏడాది




- గడీల పాలన, ఫామ్ హౌస్ పాలనతో విసిగిపోయింది తెలంగాణ
- అవినీతి, కుటుంబ పాలనకు స్వస్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటైంది
- సంపూర్ణ మెజారిటీ ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మద్దతు ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు

హైదరాబాద్

రాష్ట్రంలో నియంత పాలనకు చరమ గీతం పాడి ఏడాది అయ్యింది. ప్రజా పాలన ఏర్పాటుకు సంపూర్ణంగా సహకరించిన తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్. గడీల పాలన, ఫామ్ హౌస్ పాలనతో విసిగిపోయింది తెలంగాణ. అవినీతి, కుటుంబ పాలనకు స్వస్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటైంది. సంపూర్ణ మెజారిటీ ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మద్దతు ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు చెప్పారు.ఏడాది పాలనలో ముఖ్యమంత్రి - మిగతా3లో

## రోగాన్ని కనిపెట్టారు సరే.. చికిత్స చేసేదెవరు

- సమైక్యంగా ఉంటేనే బలంగా ఉంటాం అనే నినాదాన్ని అమలు చేయాలని ఖర్గే ప్రతిపాదించినప్పటికీ.
- పార్టీలో నేతల మధ్య విబేధాలను పక్కనపెట్టి.. అందరినీ ఏకతాటిపైకి ఖర్గే తీసుకురాగలరా
- సమైక్యంగా ఉంటే బలంగా ఉంటామంటూ ఖర్గే ఇచ్చిన నినాదాన్ని హస్తం పార్టీ నేతలు ఎంతవరకు ఫాలో అవుతారనేది వేచి చూడాలి.

# రోగాన్ని కనిపెట్టారు సరే.. చికిత్స చేసేదెవరు



సార్వత్రిక ఎన్నికల్లో వంద లోక్‌సభ స్థానాల్లో గెలుపొంది ప్రతిపక్ష హోదా సాధించిన కాంగ్రెస్ ఆ తర్వాత పలు రాష్ట్రాల్లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో చెప్పుకోదగ్గస్థాయిలో సత్తా చాటలేకపోయింది. జమ్మూకశ్మీర్, జార?ండ్‌లో ఇండియా కూటమి విజయం సాధించినప్పటికీ ఆ రెండు చోట్ల రెండు ప్రాంతీయ పార్టీలు బలంగా ఉండగా.. కాంగ్రెస్ మైనర్ పార్టనర్‌గా మాత్రమే ఉంది. ఇక హర్యానా, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో తప్పకుండా గెలుస్తామనుకున్న కాంగ్రెస్ కూటమికి భంగపాటు తప్పలేదు. మహారాష్ట్రలో ఇండియా కూటమిలోని ఏ భాగస్వామ్య పక్షానికి ప్రతిపక్ష హోదాకు అవసరమైన సీట్లు దక్కలేదు. దీంతో పార్టీలో అసలు ఏం జరుగుతుందో ఎవరికి అర్థంకాని పరిస్థితి నెలకొంది. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో ఓటమిపై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఇటీవల సమావేశమైంది. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ఎట్టకేలకు పార్టీకి పట్టిన అసలు రోగాన్ని కనుకొన్నారు. వర్గపోరు కాంగ్రెస్‌లో అతిపెద్ద బలహీనతగా ఖర్గే పేర్కొన్నారు. వర్గపోరు కారణంగా పార్టీ తీవ్రంగా నష్టపోతుందని, సొంతపార్టీ నేతలే కుమ్ములాటలకు దిగుతుంటే బీజేపీ వంటి పార్టీతో ఎలా పోరాడటామంటూ సీడబ్ల్యూసీ సమావేశంలో ఖర్గే ప్రస్తావించినట్లు తెలుస్తోంది. సమైక్యంగా ఉంటేనే బలంగా ఉంటాం అనే నినాదాన్ని అమలు చేయాలని ఖర్గే ప్రతిపాదించినప్పటికీ.. పార్టీలో నేతల మధ్య విబేధాలను పక్కనపెట్టి.. అందరినీ ఏకతాటిపైకి ఖర్గే తీసుకురాగలరా అనే ప్రశ్న తలెత్తుతోంది.

**ఖర్గే కొత్త ఫార్ములా**

హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై సమీక్షించుకునేందుకు ఇటీవల జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సమక్షంలో మల్లికార్జున్ ఖర్గే పార్టీ బలహీనతలను బయటపెట్టారు. ప్రస్తుత సమస్యల నుంచి బయటపడాలంటే నాయకులంతా ఐక్యంగా ఉండాలని, ఐక్యంగాఉంటే సురక్షితంగా ఉంటామనే నినాదాన్ని ఖర్గే ఇచ్చారు. ఇప్పటికే మహారాష్ట్రలో విడిపోతే చెడిపోతాం అనే నినాదంతో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది. మెజార్టీ వర్గాన్ని ఏకతాటిపైకి తీసుకురావడంలో కొంచెంలో కొంచెం బీజేపీ సక్సెస్ కావడంతోనే ఏకపక్ష ఫలితాలు వచ్చాయనే చర్చ జోరుగా సాగింది. ఈ తరుణంలో సమైక్యంగా ఉంటే బలంగా ఉంటామంటూ ఖర్గే ఇచ్చిన నినాదాన్ని హస్తం పార్టీ నేతలు ఎంతవరకు ఫాలో అవుతారనేది వేచి చూడాలి.

**ఓటమిపై సమీక్ష**

2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎంతో ఉత్సాహంగా పార్టీ కనిపించిందని, బీజేపీ ఒంటరిగా అధికారానికి అవసరమైన మెజార్టీ సాధించకుండా అడ్డుకోగలిగామని.. ఆ తర్వాత జరిగిన శాసనసభ ఎన్నికల్లో పార్టీ ఆశలన్నీ అడియాసలయ్యాయని మల్లికార్జున్ ఖర్గే సమావేశంలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల ఫలితాల నుంచి నేర్చుకున్న గుణపాఠాలను గుర్తుచేసుకుంటూ సంస్థాగతంగా క్షేత్రస్థాయిలో అన్ని బలహీనతలు, లోపాలను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఖర్గే దిశానిర్దేశం చేశారు. పరస్పరం ఐక్యత లేకపోవటం, సొంతపార్టీ నేతల మధ్య పరస్పరం వ్యతిరేక ప్రకటనలే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి అసలు కారణమని ఖర్గే తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఐక్యత లేకపోవడమే తమ ఓటములకు కారణమని చెప్పిన ఖర్గే.. ఆ రోగానికి ఎంతవరకు చికిత్స చేయగలరో చూడాలి మరి.

## సీఈసీ, ఈసీ నియామకాలపై పిటిషన్ బెంచ్ నుంచి తప్పుకున్న సీజేఐ జస్టిస్ ఖన్నా..!



భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎన్నికల కమిషనర్స్ నియామకాలకు సంబంధించిన కమిటీ నుంచి సీజేఐని మినహాయించడాన్ని వ్యతిరేకిస్తూ పిల్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై విచారించే ధర్మాసనం సంజీవ్ ఖన్నా వైదొలిగారు. సెక్షన్-7 అమలుపై స్టే విధించాలంటూ ఓ ఎన్జీవో సహా ఇతర సంస్థలు పిటిషన్‌ను దాఖలు చేశాయి. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌తో ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. ఈ కేసులో గతంలో జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని బెంచ్ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పిటిషన్‌పై విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు గోపాల్ శంకరనారాయణ్, ప్రశాంత్ భూషణ్ ఈ అంశాన్ని ప్రస్తావించగా.. దీనికి సీజేఐ స్పందిస్తూ ప్రస్తుతం వాదనలను వినలేమన్నారు. బెంచ్ నుంచి వైదొలిగారు. శీతాకాలం విరామం తర్వాత కేసును సుప్రీంకోర్టులోని మరొక బెంచ్ విచారిస్తుందని పేర్కొన్నారు. అప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం సహా స్వచ్ఛంద సంస్థలు స్పందన చెప్పాలని ఆదేశించారు.

## పెళ్లి పీటలపై నుంచి మాటిమాటికి బాత్రూమ్‌కు పెళ్లికొడుకు.. విషయం తెలిసి వధువు కుటుంబం షాక్..!



అక్కడ అంగరంగవైభవంగా పెళ్లి జరుగుతోంది..! పెళ్లికూతురు, పెళ్లి కొడుకు వేదికపై పెళ్లిపీటల మీద కూర్చుని ఉన్నారు..! ఇరువురి కుటుంబాల సమక్షంలో పెళ్లి తంతు కొనసాగుతోంది..! బంధుమిత్రులంతా వేదిక ముందు ఆసీనులై పెళ్లి వేడుకను వీక్షిస్తున్నారు..! అంతా సజావుగా సాగుతున్న సమయంలో పెళ్లి కొడుకు చేసిన పని ఆ పెళ్లి రద్దుకు దారితీసింది. దేశ రాజధాని ఢిల్లీలోని సాహిబాబాద్ ఏరియాలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పెళ్లి వేడుకలో భాగంగా వధూవరులిద్దరూ వేదికపైకి వచ్చారు. ఒకరికొకరు పూలదండలు వేసుకున్నారు. ఆ తర్వాత పెళ్లిపీటల మీద ఆసీనులపై పురోహితుడి సూచనల ప్రకారం పెళ్లి తంతును కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో పెళ్లికొడుకు వాష్‌రూమ్‌కు అని చెప్పి వెళ్లాడు. ఆ తర్వాత తిరిగొచ్చి కాసేపటికి మళ్లీ వాష్‌రూమ్‌కు అని చెప్పి వెళ్లిపోయాడు. మళ్లీమళ్లీ అలాగే వెళ్తుండటంతో పెళ్లి కూతురుకు అనుమానం వచ్చింది. మాటిమాటికి వాష్‌రూమ్‌కు ఎందుకు వెళ్తున్నాడో కనిపెట్టండి అంటూ తన కుటుంబీకులకు కనుసైగ చేసింది. దాంతో పెళ్లికొడుకు చేస్తున్న పని తెలుసుకుని వధువు కుటుంబీకులు ఖంగుతిన్నారు. వాష్‌రూమ్ పేరు చెప్పి పెళ్లి కొడుకు వేదిక వెనుకాల స్నేహితులతో కలిసి మద్యం సేవిస్తున్నాడు. విషయం తెలుసుకున్న పెళ్లి కూతురు అతడిని తాను పెళ్లి చేసుకోనని తేల్చి చెప్పింది. వరుడు మెడలో వేసిన పూలమాలను విసిరికొట్టింది. దాంతో వధూవరుల కుటుంబాల మధ్య గొడవ మొదలైంది. ఒకరినొకరు దూషించుకోవడమేగాక కొట్టుకున్నారు. ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. రంగంలోకి దిగిన పోలీసులు ఇరు కుటుంబాలకు సర్దిచెప్పి అక్కడి నుంచి పంపించేశారు. పెళ్లి రద్దయిపోయింది. శుభమా అంటూ పెళ్లి జరుగుతున్న వేళ పెళ్లికొడుకు చేసిన పిచ్చిపని తీవ్ర గందరగోళానికి దారితీసింది. పీటల మీదే పెళ్లి ఆగిపోవడానికి కారణమైంది.

# ఎడతెగని సస్పెన్స్.. షిండేను కలిసిన ఫడ్నవిస్

**ముంబై:** మహారాష్ట్రలో 'మహాయుతి' కూటమి కొత్త ప్రభుత్వ సారథి ఎవరనే సస్పెన్స్ కొనసాగుతున్న నేపథ్యంలో ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే (%జునిఅఫ్ష్ట్ర రాష్ట్రఅఅనవ%)ను బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవిస్ సీఎం అధికారిక నివాసమైన 'వర్ష' బంగ్లాలో మంగళవారం సాయంత్రం కలుసుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కాగా, మంగళవారం ఉదయం వైద్య పరీక్షల నిమిత్తం థానేలోని జూపిటర్ ఆసుపత్రిలో చికిత్స పొందిన షిండే సాయంత్రమే డిశ్చార్జి అయ్యారు. అనంతరం నేరుగా ముంబై వర్ష రెసిడెన్స్‌కు చేరుకున్నారు. డిసెంబర్ 5న 'మహాయుతి' కూటమి సర్కార్ ప్రమాణస్వీకారానికి ముంబైలోని ఆజాద్ మైదానం ఓవైపు ముస్తాబవుతుండగా, ఉదయం నుంచి కూటమి ముఖ్య నేతలు ముగ్గురు వేర్వేరు సిటీల్లో ఉండటం చర్చనీయాంశమైంది. దేవేంద్ర ఫడ్నవిస్ ముంబైలో ఉండగా,




థానేలో షిండే, ఢిల్లీలో ఎన్‌సీపీ నేత అజిత్ పవార్ ఉన్నారు. ఈ నేపథ్యంలో షిండే ఆసుపత్రి నుంచి డిశ్చార్చ్ కావడం, తన అధికారిక నివాసానికి చేరుకోవడం, ఆయనను ఫడ్నవిస్ కలుసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రమాణస్వీకారానికి జరుగుతున్న సన్నాహాలను షిండేకు ఫడ్నవిస్ వివరించినట్టుగా తెలుస్తోంది.

**బీజేపీ కీలక సమావేశం**

మరోవైపు, బీజేపీ లెజిస్లేచర్ పార్టీ డిసెంబర్ 4న సమావేశం కానుంది. దీనికి కేంద్ర పరిశీలకులుగా నిర్మలా సీతారామన్, విజయ్ రూపానీ హాజరవుతున్నారు. ఈ సమావేశంలో బీజేపీ లెజిస్లేచర్ పార్టీ నేతను ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నారు. ఆయనే కొత్త సీఎంగా పగ్గాలు చేపడతారు. రెండోసారి సీఎం పదవిని షిండే ఆశించినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల్లో ఏకైక పెద్దపార్టీగా నిలిచిందున బీజేపీకే ఈసారి సీఎం పదవి దక్కాలని ఆ పార్టీ అధిష్ఠానం నిర్ణయంగా ఉంది. అధికారికంగా కొత్త సీఎం పేరు బీజేపీ లెజిస్లేచర్ పార్టీ సమావేశానంతరం బుధవారంనాడు ప్రకటించే అవకాశం ఉంది.

# స్టాలిన్‌కు ప్రధాని హామీ

**న్యూఢిల్లీ :** ఫంగల్' తుఫాను తమిళనాడులో భారీ విధ్వంసం సృష్టించింది. భారీ వర్షాలు, తుఫాను కారణంగా వరదలు రాష్ట్రంలో భారీ నష్టం కలిగించాయి. ఈ బీభత్సంలో చాలా మంది మరణించారు. రాష్ట్రంలో సంభవించిన విపత్తు, అక్కడి పరిస్థితులపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. రాష్ట్రానికి అన్ని విధాలా సాయం చేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. మంగళవారం ముఖ్యమంత్రి స్టాలిన్‌తో ప్రధాని మోదీ మాట్లాడారని, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో వరదల పరిస్థితిపై సమాచారం అందుకున్నారని ప్రభుత్వానికి సంబంధించిన అధికారిక వర్గాలు తెలిపాయి. స్టాలిన్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. తమిళనాడులోని ఉత్తర ప్రాంతంలోని విల్లుపురం జిల్లాలో సోమవారం భారీ నుంచి అతిభారీ వర్షాల కారణంగా అపూర్వమైన వరదలు సంభవించాయి. వంతెనలు, రోడ్లు నీటమునిగడంతో పలు గ్రామాలు, నివాస కాలనీలకు రాకపోకలు నిలిచిపోయాయి. వేల ఎకరాల్లో వేసిన పంటలు కూడా నీట మునిగాయి. ఇదిలా ఉండగా, తిరువణ్ణామలైలో డిసెంబర్ 1 రాత్రి కురిసిన వర్షాల సమయంలో బురద జారడం, కొండపై నుండి పడిన రాయి కారణంగా ఐదు మృతి చెందారు. అంతకుముందు సోమవారం ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ, ఫెంగల్ తుఫాను రాష్ట్రంలో భారీ విధ్వంసం సృష్టించిందని అన్నారు. 2,000 కోట్ల మధ్యంతర సాయాన్ని వెంటనే విడుదల చేయాలని ప్రధాని మోదీని కోరారు. దెబ్బతిన్న మౌలిక సదుపాయాలు, జీవనోపాధిని తాత్కాలిక పునరుద్ధరణకు పరిపాలన ద్వారా ఈ మొత్తాన్ని ఉపయోగిస్తామని ఆయన చెప్పారు. ఫెంగల్ తుఫాను గత నెల నవంబర్ 23న అల్పపీడనంగా ఏర్పడి దక్షిణాది రాష్ట్రమైన తమిళనాడులోని 14 జిల్లాల్లో భారీ విధ్వంసం సృష్టించింది. తొలుత తిరువారూరు, తంజావూరు, మైలాడుతురై, నాగపట్నం జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయని ప్రధాని మోదీకి రాసిన లేఖలో సీఎం స్టాలిన్ తెలిపారు. దీంతో పాటు రాజధాని చెన్నై, తిరువళ్లూరు, చెంగల్‌పట్టు, కాంచీపురం,



విల్లుపురం తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఆ తర్వాత డిసెంబర్ 1న ఈ ప్రాంతాల్లో తుపాను తాకడంతో కడలూరు, కళ్లకురిచ్చి, విల్లుపురం, తిరువణ్ణామలైలో రోడ్లు, విద్యుత్ లైన్లకు భారీ నష్టం వాటిల్లింది. గంటకు 90 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయడంతో పలుచోట్ల నేలకొరిగాయి. దీంతో పాటు అంతర్భాగంలోని ధర్మపురి, రాణిపేట, కృష్ణగిరి, వేలూరు, తిరుపత్తూరు జిల్లాల్లో కూడా భారీ వర్షాలు, వరదల వల్ల భారీ నష్టం వాటిల్లింది. ఈ ప్రకృతి వైపరీత్యం కారణంగా దాదాపు 69 లక్షల కుటుంబాలు, 1.5 కోట్ల మంది ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. సిఎం స్టాలిన్ ప్రకారం, తిరువణ్ణామలై, విల్లుపురం, కళ్లకురిచి జిల్లాల్లో ఒక్క రోజులో మొత్తం సీజన్ సగటు (50 సెం.మీ కంటే ఎక్కువ) కు సమానమైన వర్షపాతం నమోదైంది. దీని కారణంగా ఇక్కడ వరదలు వంటి పరిస్థితి ఏర్పడింది. మౌలిక సదుపాయాలు, పంటలకు భారీ నష్టం జరిగింది. ఈ జిల్లాల్లో సహాయ, సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు సీనియర్ మంత్రులు, అధికారులను నియమించగా, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్‌ఎఫ్) 9 బృందాలు, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డిఆర్‌ఎఫ్) 9 బృందాలను మోహరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నష్టాలను ప్రాథమికంగా అంచనా వేసినప్పుడు తాత్కాలిక పునరుద్ధరణ ప్రయత్నాలకు దాదాపు రూ.2,475 కోట్లు అవసరమని తేలిందని సీఎం చెప్పారు.

## డిసెంబర్ 5న మహా సీఎం ప్రమాణం

**ముంబై :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతికి భారీ మెజారిటీ రావడంతో ముఖ్యమంత్రి ఎవరనే విషయంలో తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. 132 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి అవుతారని, శివసేనకు చెందిన ఏక్‌నాథ్ షిండే, ఎన్‌సిపికి చెందిన అజిత్ పవార్ ఉపముఖ్యమంత్రులు అవుతారని పార్టీవర్గాలు తెలిపాయి. ఫడ్నవీస్ పేరును ఖరారు చేస్తూ భారతీయ జనతా పార్టీ హైకమాండ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే అందరూ ఊహిస్తున్న పేరే వస్తుందా, లేక ఆశ్చర్యంగా కొత్త పేరు తెరపైకి వస్తుందా?? అనేదీ హాట్ టాపిక్‌గా మారింది. ఎట్టకేలకు బీజేపీ నేత గిరీష్ మహాజన్ మధ్యవర్తిత్వంతో డిప్యూటీ సీఎం పదవికి మాజీ సీఎం ఏక్‌నాథ్ షిండే అంగీకరించారు. సమాచారం ప్రకారం, షిండేకు పట్టణాభివృద్ధి, పబ్లిక్ వర్క్స్ శాఖ వంటి పెద్ద మంత్రిత్వ శాఖలు ఇవ్వవచ్చని తెలుస్తోంది. అజిత్ పవార్ ఆర్థిక శాఖను పొందే అవకాశం ఉంది. గిరీష్ మహాజన్‌తో షిండే గ్రూపు ఎంపీల సమావేశం తర్వాత మహాయుతి సంక్షోభానికి తెరపడింది. షిండే మంగళవారం మధ్యాహ్నం థానే నుంచి ముంబైలోని వర్షా బంగ్లాకు వెళతారని, వచ్చే మూడు రోజుల పాటు తాత్కాలిక ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తారని సంబంధిత వర్గాలు తెలిపాయి. మహాయుతి నేతలు ఆజాద్ మైదాన్‌కు వెళ్లి డిసెంబర్ 5న ప్రమాణస్వీకారోత్సవం ఎక్కడ జరగాలో పరిశీలించనున్నారు. అంతకుముందు సోమవారం, మహారాష్ట్ర లెజిస్లేటివ్ పార్టీ సమావేశానికి కేంద్ర పరిశీలకులుగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీలను బీజేపీ హైకమాండ్ నియమించింది. మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వ ప్రమాణస్వీకారోత్సవం గురువారం సాయంత్రం 5 గంటలకు ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో జరుగుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాన్‌కులే తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా , బీజేపీ అధ్యక్షుడు జె.పి. నడ్డాతో పాటు అధికార ఎన్డీయే కూటమికి చెందిన అగ్రనేతలు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులందరూ హాజరయ్యే అవకాశం ఉంది. రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 16 నుంచి 24 వరకు జరిగే అవకాశం ఉంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 'మహాయుతి' కూటమి భారీ మెజారిటీ సాధించింది. మహాకూటమిలో భాగమైన బీజేపీ 132 సీట్లు, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 57 సీట్లు, అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) 41 సీట్లు గెలుచుకున్నాయి

# లాభాల ట్రాక్‌లో ఆయిల్ పామ్ తోటలు..!

-మొదటిపేజీ తరువాయి

దేశం లో వంటలో ఉపయోగించే నూనె లో దాదాపు 40శాతం పామ్ ఆయిల్ ఉంటుంది. ఇంతగా డిమాండ్ ఉన్నప్పటికి మన దేశం లో పామ్ ఆయిల్ సాగు బాగా తక్కువ ఉండడం మరియు మలేషియా, ఇండోనేషియా నుండి మనం దిగుమతి చేసుకుంటున్నాము. ప్రపంచంలో అత్యధిక దిగుబడి ని ఇచ్చే నూనె గింజల పంటలో ఆయిల్ పామ్ పంట ఒకటి. భారత దేశం ముడి చమరు పెట్రోల్, డీజిల్ తర్వాత ఎక్కువగా పామ్ ఆయిల్ ఆయిల్ పామ్ చెట్ల నుండి వచ్చిన గెలల తో తీసిన ఆయిల్, ని దిగుమతి చేసుకుంటుంది. వంట నూనె లో దీని వాటా 70% వరకు ఉంటుంది. గత 100 సంవత్సరాలు నుండి భారత దేశం వంట నూనె డిమాండ్ లో 80% వరకు దిగుమతి చేసుకుంటూనే ఉంది. ఇంత డిమాండ్ ఉన్న పంట కాబట్టే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ బంగారు పంట మీద ఎక్కువగా శ్రద్ధ చూపించి రైతులకి తోడ్పాటు గా మొక్కలు మరియు డ్రిప్ మీద సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. దీనికి తోడుగా రైతులకి ఎరువులు మరియు అంతర పంటకి పెట్టుబడి సాయం క్రింద ఒక ఎకరానికి 4200 రూపాయిలు మొదటి 4 సవంత్సరాలు ఇవ్వడం జరుగతుంది. వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్యేక చొరవతో విదేశాల నుండి దిగుమతి అయ్యే పామ్ ఆయిల్ మీద 20 శాతం సుంకం విధిస్తూ కేంద్రం ఇటీవలే నిర్ణయం తీసుకుంది మరియు ఆయిల్ పామ్ ధర నిర్ణయం లో



తీసుకునే ఆయిల్ ఎక్ష్ ట్రాక్షన్ రేట్ ఓ ఈ ఆర్ ను -25 సంవత్సరానికి 19.42 శాతం గా ప్రభుత్వం నిర్ణయించింది గత సంవంత్సరం లో 2023-24 ఓ ఈ ఆర్ 19.32 కాగా, దీని వలన కూడా మన రైతులకి ఆయిల్ పామ్ గెలలు సుమారు గా రూ. 160-180 వరకు పెరిగే అవకాశం ఉంది

వ్యవసాయ శాఖ మంత్రి మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తో గడిచిన ఆరు నెలలోనే రూ 7000 వరకు రేట్ పెరిగి టన్ను ధర రూ.20413 రైతులకు ఇవ్వడం జరుగుతుంది

రాజన్న సిరిసిల్ల జిల్లా లో ఆయిల్ పామ్ తోటలు నాటడం లో 2022-23 నుంచి ప్రారంభం అయింది. ఇప్పటి వరకు 2100 ఎకరాలలో 700 మంది రైతులు ఈ పంటని సాగు చేస్తున్నారు. వచ్చే సంవంత్సరం 2025-26 ఆగష్టు నుండి మొదటి కోత ప్రారంభం అవుతుంది. కోసిన పంటని దగ్గరలో ఉన్న కొనుగోలు కేంద్రాల ద్వారా మార్కెటింగ్ జరుగుతుంది. ప్రతి నెల ధర ప్రభుత్వం చే నిర్ణయించబడుతుంది.

ఆయిల్ పామ్ సాగు మొదలు పెట్టిన 4వ సంవత్సరం నుండి దిగుబడి వస్తుంది. 4-6 వ సంవత్సరం వరకు 5నుండి 7 టన్నులు దిగుబడి వస్తుంది . 7వ సంవత్సరం నుండి 10-15 టన్నులు దిగుబడి వస్తుంది. ప్రి-యునిక్ కంపెనీ వారు పంట గెలలు కొనుగోలు చేస్తారు.పంట కొనుగోలు చేసిన వారం రోజుల లో రైతు బ్యాంకు ఖాతా కు డబ్బు జమ అవుతోంది.ఖచ్చితమైన మార్కెటింగ్ వున్న పంట, దళారి లు వుండరు. కావున రైతులు ఆయిల్‌పామ్ పంట సాగు పై దృష్టి సారించి ఆర్థికంగా అభివృద్ధి పొందాలి.

ఆసక్తి ఉన్న రైతులు మీ ఉద్యాన అధికారి గారిని, వ్యవసాయ విస్తీర్ణ అధికారి లేదా ఆయిల్ పామ్ కంపెనీ సిబ్బంది ని సంప్రదించగలరు.

ఉద్యాన అధికారుల వివరాలు

వి. గోవర్ధన్ , ఉద్యాన అధికారి సిరిసిల్ల డివిజన్, 8977714049. సి హెచ్. లోకేష్, ఉద్యాన అధికారి వేములవాడ డివిజన్, 8977714048.

కె. ఆర్. లత జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి రాజన్న సిరిసిల్ల జిల్లా

# ఖబర్దార్ తెల్చుకుందాం రండి

-మొదటిపేజీ తరువాయి

నాలాలు, కుంటల ఆక్రమణదారులకు హైడ్రాతో భయం పట్టుకుందని అన్నారు. మెట్రోకు రూ.35 వేల కోట్లు అవసరం అవుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.

**ఎన్ని నిధులు తెస్తారో కిషన్‌రెడ్డి చెప్పాలి...**

రీజనల్ రింగ్ రోడ్డుకు రూ.35 వేల కోట్లు కావాలని చెప్పారు. మెట్రో, రీజనల్ రింగ్ రోడ్డుకు ఎన్ని నిధులు తెస్తారో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ దగ్గర ఉన్న ప్రణాళికలు ఏంటో చెప్పాలని నిలదీశారు. మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెస్తారో కిషన్‌రెడ్డి చెప్పాలని అడిగారు. తాగునీటి ప్రాజెక్టులకు రూ.7 వేల కోట్లు కావాలి.. ఎన్ని తెస్తారో చెప్పాలని ప్రశ్నించారు. మూసీలో నిద్రపోతారో.. మోదీని తీసుకువస్తారో.. వాళ్ల ఇష్టం అని చెప్పారు. తెలంగాణకు మాత్రం కిషన్‌రెడ్డి నిధులు సాధించాలని అన్నారు. తమకు పేరు వస్తుందని కొందరు ఏడుస్తున్నారని మండిపడ్డారు. ఏడ్చే వాళ్ల గురించి తమకు బాధలేదని చెప్పారు. హైదరాబాద్ మునిగిపోతే మోదీ ఒక్క పేసా కూడా ఇవ్వలేదని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పలు అభివృద్ధి పనుల ప్రారంభం**

హైదరాబాద్ నగరంలో రైజింగ్ పేరుతో ఇవాళ (మంగళవారం) "ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు' నిర్వహించారు. హైదరాబాద్‌లో పలు అభివృద్ధి పనుల ప్రారంభ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. గ్రేటర్ పరిధిలో పలు సుందరీకరణ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.3,500 కోట్లతో రహదారి అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.16.50 కోట్లతో నిర్మించిన భూగర్భ సంపుల ప్రారంభించారు. గ్రేటర్ పరిధిలో రూ.150 కోట్లతో పలు సుందరీకరణ పనులు చేపట్టారు. సీఎం చేతుల మీదుగా దేశంలోనే అతిపెద్ద ఎస్టీపీ ప్రారంభించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ చేపట్టబోయే 6 జంక్షన్ల అభివృద్ధికి సీఎం శంకుస్థాపన చేశారు. 7 ఫ్లైఓవర్లు, అండర్ పాసులకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు భద్రత కిట్లను సీఎం రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు.



**ప్రపంచంతో హైదరాబాద్ పోటీ**

గతేడాది డిసెంబర్ 3నే ప్రజాపాలనకు ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. ప్రపంచంతో హైదరాబాద్ పోటీ పడుతుందని తెలిపారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దాలని కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. న్యూయార్క్, టోక్యోతో సమానంగా నగరాన్ని నడిపిస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. రూ.7వేల కోట్లతో హైదరాబాద్ నగరంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్ల తెలిపారు. ఎస్టీపీలు, ఫ్లైఓవర్లు, నాలాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ వ్యాప్త సాంకేతిక అభివృద్ధిలో హైదరాబాదీల పాత్ర ఉందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, ఫార్మా కంపెనీలు కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయని వివరించారు. నగరంలో తాగునీటి సమస్యను తీర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. ఎన్టీఆర్, కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి నిర్ణయాలతోనే నగరాభివృద్ధి చెందిందని అన్నారు. వైఎస్ హయాంలోనే హైదరాబాద్‌కు మెట్రో ప్రతిపాదన వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

**రీజనల్ రింగ్ రోడ్డు తెలంగాణకు మణిహారం..**


అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంతో ఐటీ, రియల్ కంపెనీలు వచ్చాయన్నారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు వేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. రూ.38 వేల కోట్లతో నిర్మించే రీజనల్ రింగ్ రోడ్డు తెలంగాణకు మణిహారమని అన్నారు. ఢిల్లీ సహా పలు నగరాలు కాలుష్య కాసారంగా మారాయని చెప్పారు. మరో పదేళ్లు విస్మరించామంటే హైదరాబాద్ కుడా అలాగే అవుతుందన్నారు. వాన పడితే రోడ్లన్నీ వరదమయం అవుతున్నాయన్నారు. రూ.లక్షన్నర కోట్లు ఖర్చుపెడితే హైదరాబాద్ అద్భుత నగరం అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రోడ్ల పక్కన వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో వర్షానికి ట్రాఫిక్ నరకం లేకుండా ప్రణాళికలు చేస్తున్నామని చెప్పారు. చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణదారులకు హైడ్రాతో భయపడుతున్నారన్నారు. అభివృద్ధి చేస్తే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని బీఆర్ఎస్ ఏడుస్తుందని విమర్శించారు. మూసీ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నాయో బీజేపీ, బీఆర్ఎస్ చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ, హైదరాబాద్‌కు కిషన్‌రెడ్డి ఏమి తెచ్చారని నిలదీశారు. గుజరాత్‌కు మోదీ నిధులు తీసుకెళ్తుంటే.. కిషన్‌రెడ్డి గుడ్లప్పగించి చూస్తున్నారని ధ్వజమెత్తారు. మూసీ పునరుజ్జీవనాన్ని కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.

**హైదరాబాద్ అభివృద్ధిపై మంత్రివర్గ ఉపసంఘం..**

చిత్తుశుద్ధి ఉంటే మూసీ అభివృద్ధికి కిషన్‌రెడ్డి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. నిధులు తెస్తారో.. గుజరాత్‌కు వలస వెళ్తారో కిషన్‌రెడ్డి చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలదీశారు. మెట్రోకు రూ.35 వేల కోట్లు అవసరం అవుతాయన్నారు. రీజనల్ రింగ్ రోడ్డుకు రూ.35 వేల కోట్లు కావాలని తెలిపారు. తాగునీటి ప్రాజెక్టులకు రూ.7 వేల కోట్లు కావాలి.. ఎన్ని తెస్తారో చెప్పాలన్నారు. మూసీలో నిద్రపోతారో.. మోదీని తీసుకువస్తారో.. వాళ్ల ఇష్టమన్నారు.. తెలంగాణకు మాత్రం నిధులు సాధించాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధిపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. డిప్యూటీ సీఎం నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని అన్నారు. మంత్రివర్గ ఉపసంఘంలో సభ్యులుగా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఉన్నారని వివరించారు. రాష్ట్రాభివృద్ధిపై ఉపసంఘానికి బీజేపీ, బీఆర్ఎస్ ప్రతిపాదనలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మేధావులు కూడా రాష్ట్రాభివృద్ధి కోసం ప్రతిపాదనలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఏం చేసినా.. అడ్డుకుంటాం అంటే ఓప్పుకోమని హెచ్చరించారు. ఎస్టీపీలు, ఫ్లైఓవర్లు, నాలాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రపంచ వ్యాప్త సాంకేతిక అభివృద్ధిలో హైదరాబాదీల పాత్ర ఉందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, ఫార్మా కంపెనీలు కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

# ఏడాది ఘనమా...గణమా...

**హైదరాబాద్ :** రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచింది. ఏడాది పాలనలో సాధించిన రికార్డులు అన్నీ ఇన్నీకావు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వాలు చేయని పనులు చేసి చూపించింది. అన్నింటిలో ముఖ్యంగా చెప్పుకోదగినది. 40 సంవత్సరాల తర్వాత ఆక్రమణలు పూర్తిగా నిలిపివేశారు. చెరువుల పునరుద్ధరణ చాలా కీలకమైన అంశం. 50 ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన మూసీ నది పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇచ్చింది. వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కొనేలా భవిష్యత్తుకు తగ్గట్టుగా మౌలిక వసతుల రూపకల్పన చేపట్టిన దేశంలో ఫస్ట్ నగరం హైదరాబాద్.భారతదేశంలో తొలి పరిశ్రమ ఆధారిత నైపుణ్య విశ్వవిద్యాలయం. దక్షిణ భారత్‌లో అతిపెద్ద క్రీడల విశ్వవిద్యాలయంతోపాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగానికి ఉచిత విద్యుత్, రైతులకు 24౼7 విద్యుత్ సదుపాయం వంటివి ఇందులో కీలకమైనవిహైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ బస్సులను పూర్తిగా తొలగించింది. 3,000 వేల విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టడం మరో అంశం. బాపూఘాట్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద గాంధీ విగ్రహం, 200 ఎకరాల గాంధీ స్మారక నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. హైదరాబాద్ ప్రజల అవసరాల కోసం గోదావరి నుంచి త్రాగు నీరు సరఫరా చేయడం మరో అంశం.మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో..: భవిష్యత్ నగర ప్రణాళికలు అన్నీఇన్నీకావు.



భారత్‌లో అత్యాధునిక నగరంగా హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌తో పాటు నాలుగో నగరానికి శ్రీకారం చుట్టింది. రెసిడెన్షియల్ పాఠశాలల పిల్లల కోసం ఆహార, కాస్మెటిక్ ఛార్జీలు పదేళ్ల తర్వాత పెంపు, మహిళా స్వయం సహాయక సంఘాలకు, పారిశ్రామికవేత్తలకు రుణాలు- లక్ష మంది మహిళా కోటీశ్వరులను సృష్టించే లక్ష్యం. సమగ్ర కుల జనగణన ? విధానాలు, కేటాయింపుల సమీక్షలతోపాటు దళిత, గిరిజన, బీసీ మరియు మైనారిటీ విద్యార్థుల కోసం ప్రపంచ స్థాయి రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం చేస్తోంది. అవినీతితో కూడిన ధరణి పోర్టల్‌ను పూర్తిగా జాతీయ సంస్థ ఔఐఅకి అప్పగించి కీలక మార్పులు చేపట్టింది. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలను కలుసుకునే అవకాశం, మీడియా స్వేచ్ఛ పునరుద్ధరణ భవిష్యత్ తరాలకు హానికరం కాకుండా మాదక ద్రవ్యాలపై పోరాటం, తొలి ఏడాదిలో గరిష్ఠ పెట్టుబడుల ఆకర్షణ ? విదేశీ, దేశీయ, ప్రజా పెట్టుబడులు.ప్రాంతీయ రింగ్ రోడ్, రింగ్ రైలు ప్రాజెక్టులు, మెట్రో రైలు విస్తరణ ? తదుపరి దశ ప్రారంభం టియర్-2 పట్టణాల్లో పారిశ్రామికాభివృద్ధి మొదలైనవి. వరంగల్ రెండో రాజధానిగా భారీ అభివృద్ధి ప్రాజెక్టులు శ్రీకారం చుట్టింది. ఇందిరమ్మ ఇళ్ళ కోసం 400,000 ఇళ్లకు ఆమోదం తెలిపిన ప్రభుత్వం, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి వ్యక్తికి రూ. 10 లక్షల విలువైన యూనివర్సల్ హెల్త్‌కేర్ సదుపాయాలు కల్పించింది. ప్రజా వాణిలో 5 లక్షల ప్రజా సమస్యల పరిష్కారం చేపట్టింది. ప్రతి నెల మొదటి తేదీన ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, పెన్షన్ల చెల్లింపు మరో కీలకమైన అంశం. తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణకు అంతా సిద్ధమైంది. రాష్ట్ర గౌరవం, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా తయారైంది. ఏ పనైనా ఇంకా పూర్తిగా ఆచరణలోకి రాలేదని... చార్జీషీటుకు ప్రతిపక్షాలు రెడీ

## ప్రజా పాలనాకు ఏడాది

-మొదటిపేజీ తరువాయి

రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మిగతా మంత్రుల సమిష్టి నిర్ణయాలతో తొలి ఏడాది అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో వెలిగిపోతోందన్నారు. ప్రస్తుతం రైజింగ్ తెలంగాణగా ఉందన్న విషయం ప్రజలకు అందరికి తెలుసన్నారు.దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేనంత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు టీపీసీసీ. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత సదుపాయం, ఆరోగ్య శ్రీ 10 లక్షల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ కనెక్షన్ ఇచ్చి మాట నిలబెట్టుకున్నామని తెలిపారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ కోసం 21 వేల కోట్ల రూపాయల కేటాయించిందన్నారు. దీని ద్వారా 23 లక్షల మందికి లబ్ది జరిగిందన్ని విషయాన్ని వక్కానించారు మహేష్‌కుమార్. ధాన్యం 500 రూపాయల బోనస్‌తో రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారుఒక్క ఏడాదిలో సుమారు 54 వేల 500 ఉద్యోగాలు ఇచ్చి యువతను అదుకుందని, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ లు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. డ్రగ్స్ నివారణకు కృషి జరుగుతోందని వివరించారు.ఇక మూసీ నది పునర్జీవనం ఒక అద్భుతమైన పథకంగా వర్ణించారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఓ వైపు పథకాలు.. మరోవైపు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఏడాదిలో అన్ని రకాలుగా సహకరించిన ప్రజలకు తన వంతు ధన్యవాదాలు తెలిపారు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్.

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా

## 3 డిసెంబర్ 2023 న తెలంగాణలో ఏడాది క్రితం

ప్రజా ప్రభుత్వం ఏర్పడింది..!

మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులుగా మెజారిటీ విజయం సాధించాం సంవత్సర కాలంగా పరిపాలనకు సహకరించిన ప్రజలందరికీ తెలంగాణ ప్రభుత్వం పక్షాన, కాంగ్రెస్ పార్టీ పక్షాన హృదయ పూర్వక ధన్యవాదాలు ముఖ్యంగా ఉద్యమకారుడిగా విద్యార్థి నాయకుడిగా తెలంగాణ సాధనలో నా బాధ్యతను చూసి హుస్నాబాద్ నియోజకవర్గం నుండి నన్ను శాసన సభ్యుడుగా గెలిపించిన హుస్నాబాద్ ప్రజలకు ధన్యవాదాలు తప్పకుండా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ సంవత్సర కాలంలో రైతులు, మహిళా సంక్షేమ కార్యక్రమాలు విద్యా, వైద్య ఇతర రంగాల్లో సంస్కరణలు చేశాం.భవిష్యత్తు లో 4 సంవత్సరాల కాలంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాస్వామ్య విలువలతో ప్రజాస్వామ్య రక్షణకై కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ తీసుకుంటుంది. ప్రజలు గత సంవత్సర కాలంగా ఏ విధంగా ఆశీర్వదించారో భవిష్యత్ కాలంలో కూడా ప్రతిపక్ష రాజకీయ కుట్రలు తిప్పికొట్టి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి బలోపేతం చేయాలని రాబోయే కాలంలో ప్రజల ఆకాంక్షలను మరింత ముందుకు తీసుకెళ్లలా ప్రభుత్వాన్ని అందిస్తాం. ఎమ్మెల్యే గా సంవత్సర కాలం పూర్తి చేసుకున్నందున ధన్యవాదాలు.

## కోచ్ ఫ్యాక్టరీ క్రెడిట్ వార్..

**వరంగల్ :** కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ క్రెడిట్ కోసం అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ, బీఆర్ఎస్ కొట్లాట మొదలుపెట్టాయి. తమ పోరాటం వల్లే కోచ్ ఫ్యాక్టరీ వచ్చిందని మూడు పార్టీల నేతలు పోటాపోటీగా ప్రచారం చేసుకుంటున్నారు. ఓరుగల్లు రాజకీయ పార్టీల్లో కొత్త కొట్లాట మొదలైంది. ఎన్నో ఏళ్లుగా ఇక్కడి ప్రజలు డిమాండ్ చేస్తున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కల ఇటీవల సాకారం కాగా.. కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ తీసుకు వచ్చిన క్రెడిట్ మాదంటే మాదేనని మూడు ప్రధాన పార్టీలు కొట్లాడుకుంటున్నాయి. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా.. తమ పార్టీ పెద్దలను ఒప్పించి కోచ్ ఫ్యాక్టరీ తీసుకొచ్చామని ఆ పార్టీ నేతలు అంటుంటే.. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు కొట్లాడటం వల్లే కేంద్రం కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీని మంజూరు చేసిందని హస్తం పార్టీ నేతలు వాదిస్తున్నారు. ఈ రెండు పార్టీలు ఇలా ఉంటే.. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కోచ్ ఫ్యాక్టరీ కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు కొట్లాడామని, తమ పోరాటాలకే కేంద్రం కోచ్ ఫ్యాక్టరీ ఇచ్చిందంటూ బీఆర్ఎస్ నేతలు చెప్పుకుంటున్నారు. ఇలా మూడు పార్టీలు కోచ్ ఫ్యాక్టరీ తెచ్చిన క్రెడిట్ అంతా తమదేనని కొట్లాడుకుంటుండగా, ఫ్యాక్టరీ ఎవరు తెచ్చినా అందులో ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.సౌత్ సెంట్రల్ రైల్వేలో కాజీపేట జంక్షన్ కు కీలక స్థానం ఉంది. నార్త్ ఇండియాకు పోవాలన్నా.. సౌత్ ఇండియా వైపు వెళ్లాలన్నా ఈ జంక్షన్ నుంచే మళ్లాల్సి ఉంటుంది. అంతేగాకుండా తెలంగాణలో రెండో అతి పెద్ద జంక్షన్ గా ఉండటం, ఇక్కడి నుంచి ఆదాయం కూడా పెద్ద మొత్తంలోనే సమకూరుతుండటంతో ఇక్కడ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలనే డిమాండ్ దాదాపు ఆరు దశాబ్దాల నుంచి ఉంది. 1969లోనే కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు జరిగాయి. అప్పటి కమ్యూనిస్టు నేతలు బీఆర్ భగవాన్ దాసు, కాళీదాసు నేతృత్వంలో ఈ కోచ్ ఫ్యాక్టరీ ఉద్యమం ప్రారంభం కాగా.. అప్పటి నుంచి ఇప్పటివరకు కొనసాగుతూ వచ్చింది. కాగా 1978?80 మధ్య కాలంలో అన్ని పార్టీలు తమతమ కండువాలను పక్కన పెట్టేసి అఖిలపక్షంగా ఏర్పడి కోచ్ ఫ్యాక్టరీ కోసం అప్పటి ప్రధాని ఇందిరాగాంధీకి విన్నవించారు. దీంతో ఇందిరాగాంధీ 1982లో పార్లమెంట్‌లో కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీని మంజూరు చేశారు.కానీ స్థల సేకరణ ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తడంతో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అడుగులు పడలేదు. కాగా 1984లో ఇందిరాగాంధీ హత్యకు గురవడం, ఖలిస్థాన్ ఉద్యమ నేపథ్యంలో ఆ కోచ్ ఫ్యాక్టరీని పంజాబ్‌లోని కపుర్తాలకు తరలించారు. ఆ తరువాత 2004లో మరోసారి కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేశారు. కానీ ఆ తరువాత దానిని రాయిబరేలికి తరలించారు. ఇదిలా ఉంటే 2010?11 బడ్జెట్ లో అప్పటి కేంద్ర ప్రభుత్వం కాజీపేటలో వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, రూ.15 కోట్లు మంజూరు కూడా చేసింది. ఆ తరువాత దీనికి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 54 ఎకరాల భూమిని కేటాయించగా.. ఆ స్థలంపై వివాదాలు రావటంతో ఆ ప్రాజెక్టు తెర వెనక్కి వెళ్లిపోయింది. ఇక తెలంగాణ ఏర్పాటు సమయంలో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అంశాన్ని చేర్చారు. కానీ ఆ తరువాత కోచ్ ఫ్యాక్టరీ అంశం పార్టీల మాటల యుద్ధానికే పరిమితమైంది. కాగా దేశంలో కొత్తగా కోచ్ ఫ్యాక్టరీల అవసరం లేదని చెబుతూ వచ్చిన కేంద్ర ప్రభుత్వం 2016లో కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీకి బదులు పీరియాడికల్ ఓవర్ హాలింగ్ (పీవోహెచ్) వర్క్ షాపును ప్రకటించింది. దానికి కోసం 160 ఎకరాలు అవసరం కాగా.. మడికొండ, అయోధ్యపురం గ్రామాల శివారులోని ఎండోమెంట్ భూములను సేకరించారు. ఈ మేరకు గతేడాది అసెంబ్లీ ఎన్నికల ముందు జులై 8న వరంగల్ కు వచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పీవోహెచ్ ను అప్ గ్రేడ్ చేసి, వ్యాగన్ మాన్యుఫ్యాక్షరింగ్ యూనిట్ కు శంకుస్థాపన చేశారు. అయినా కోచ్ ఫ్యాక్టరీ డిమాండ్ మాత్రం నెరవేరకపోవడంతో ఓరుగల్లు ప్రజల్లో కొంత అసంతృప్తి ఉండేది. ఈ క్రమంలో ఈ ఏడాది సెప్టెంబర్ లోనే కాజీపేట వ్యాగన్ తయారీ యూనిట్ ను ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీగా అప్ గ్రేడ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అధికారికంగా రైల్వే శాఖకు ఉత్తర్వులు కూడా అందాయి. కానీ కోచ్ ఫ్యాక్టరీగా అప్ గ్రేడ్ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు తాజాగా నవంబర్ 28న వెలుగులోకి వచ్చాయి.కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ మంజూరు కావడానికి తమ కృషే కారణమంటూ కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రచారం చేసుకుంటున్నాయి. ఎవరికి వారు సంబరాలు నిర్వహించుకోవడంతో పాటు పోటాపోటీగా మీడియా సమావేశాలు కూడా నిర్వహించి, కోచ్ ఫ్యాక్టరీ క్రెడిట్ అంతా తమదేనని చెప్పుకుంటున్నారు.కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషి చేసింది బీఆర్ఎస్ పార్టీనేని ఆ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ చెబుతున్నారు. ఈ మేరకు కోచ్ ఫ్యాక్టరీ ప్రకటన విషయం వెలుగులోకి వచ్చిన తరువాత ఆయన ప్రత్యేకంగా కాజీపేట జంక్షన్ ను విజిట్ చేసి, టపాసులు కాల్చి సంబరాలు కూడా జరిపారు. మీడియా సమావేశం కూడా నిర్వహించి తెలంగాణ కోసం కొట్లాడినట్టే కోచ్ ఫ్యాక్టరీ కోసం బీఆర్ఎస్ పార్టీ కొట్లాడిందని చెప్పుకొచ్చారు. కోచ్ ఫ్యాక్టరీ కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటాలు చేశామని, ఉద్యమ సమయంలో కూడా శ్రీకృష్ణ కమిటీకి వినతిపత్రాలు ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో పాటు ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలంతా కలిసి కలిసి విభజన చట్టంలో కోచ్ ఫ్యాక్టరీ అంశాన్ని పొందుపరిచేలా ఒత్తడి చేశామంటూ చెప్పుకొస్తున్నారు. మొత్తంగా బీఆర్ఎస్ కొట్లాడటం వల్లనే కేంద్ర ప్రభుత్వం కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ ఇచ్చిందని ప్రచారం చేస్తున్నారు. గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కాజీపేటకు మంజూరైన కోచ్ ఫ్యాక్టరీని ఇతర ప్రాంతాలకు తరలించిందని, కానీ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఓరుగల్లు అభివృద్ధికి పాటుపడుతూ కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీని ఇచ్చిందంటున్నారు.

# నియోజకవర్గ ప్రజల ఆరోగ్యనికి భరోసా గా కాంగ్రెస్ ప్రభుత్వం



### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామ పంచాయతీ కి చెందిన వేముల లక్ష్మమ్మ భర్త వేముల లక్ష్మయ్య గౌడ్ కి సి ఎం ఆర్ ఎఫ్ క్రింద మంజూరు అయినా 2,50,000 /- (రెండు లక్షల యాభై వేల రూపాయల) చెక్కు నూ ఈ రోజూ హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకూ అందజేయడం జరిగింది.ఈసందర్భంగా ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ,నియోజక వర్గ ప్రజలు ఆర్థిక పరిస్థితుల వలన అనారోగ్య కారణంగా ఇబ్బంది కలగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రక్షణ కల్పిస్తుంది.అన్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణవేముల కృష్ణ గౌడ్, వేముల ఆంజనేయులు గౌడ్ అనిల్ కుమార్,వెంకటేష్,కాటిక మహేష్, కేశమళ్ళ మహేష్,కొప్పుల జగన్ తదితరులు వున్నారు.

# మెగా పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ని:్ల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో విజయ డైరీ ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించిన మెగా పశువైద్య శిబిరాన్ని గ్రామ మాజీ సర్పంచ్ గుమ్మకొండ రాములు ముఖ్య అతిథి గా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో, పశు వైద్యుల బృందం తో పాటు, విజయ డైరీ నిర్వాహకులు వీరెడ్డి శ్యాం సుంధర్ రెడ్డి,గ్రామ ఆలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మగోని రవిగౌడ్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎముక శ్రీహరి, కుర్వ సంఘం అధ్యక్షులు చిక్కొండ బీరయ్య,నాప మల్లయ్య, చిక్కొండ శ్రీశైలం, చిక్కొండ బీరయ్య, చిక్కొండ సత్తేల్, చిక్కొండ శివ, నాప ఆంజనేయులు, నాప బిక్షపతి, చిక్కొండ సత్తయ్య, వీరెడ్డి అంజిరెడ్డి, వీరెడ్డి రంగారెడ్డి, డొక్కా బాల్ రాజ్, తాడెం ఆంజనేయులు, పిప్పల్ల రామస్వామీ తదితర రైతులు పాల్గొన్నారు.

# మండలంలోని మహిళలకు చీర బొట్టుతో ఆహ్వానం





### ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : ఉప్పల వెంకటేష్ చిన్న కుమారుడు డాక్టర్ అనిల్ – డాక్టర్ భావన వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల డిసెంబర్ ఆదివారం 8వ తేదీన ఉదయం 11 గంటలకి తలకొండపల్లి చౌరస్తాలో విందు ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ విందు కోసం తలకొండపల్లి మహిళలకు ఉప్పల వెంకటేష్ తమ కుటుంబ సభ్యులతో కలిసి చీరను,బొట్టును పెట్టీ మహిళలకు అందజేసి విందు కు ఆహ్వానించడం జరిగింది.

# సెపక్ తక్రా పోటీలలో సత్తా చాటిన ఐపీఎస్ విద్యార్థి..

**గ్నిధారన్యూస్,సుల్తానాబాద్, డిసెంబర్ 3** : రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలలో సత్తా చాటిన ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థి.డిసెంబర్1,2 తేదీలలో కామారెడ్డి జిల్లాలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన 14 సంవత్సరాల బాలుర సెపక్ తక్రా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడల్ సాధించిన స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఎం. కళ్యాణ్ గుణాకర్ ఆరవ తరగతి విద్యార్థి. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థికి పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు.ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో రెండో బహుమతి సాధించడం అభినందనీయమని, విద్యార్థులు మా పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల సమక్షంలో ప్రత్యేక శిక్షణ తీసుకొని రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్, పాల్గొన్నారు.

## అజరామరం ఆ గానం

భారతావనిలో ఎందరో గాయకులు ఉద్భవించారు. ఎందరో అవార్డులు, రివార్డులు అందుకున్నారు. కాని సంగీత ప్రియుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందిన ఘనత ఘంటసాల మాస్టారుకే దక్కుతుంది. ప్రముఖ గాయకులుగా, తెలుగు సినీ సంగీత దర్శకులుగా, జైలు కెళ్ళిన స్వాతంత్ర్య సమర యోధులుగా ఎనలేని కీర్తినార్జించిన గాన గంధర్వుడు తెలుగువాడు కావడం గర్వకారణం. 1922 డిసెంబర్ 4న గుడివాడ సమీప చౌటపల్లి గ్రామంలో ఘంటసాల సూర్యనారాయణ, రత్నమ్మలకు జన్మించిన వేంకటేశ్వరరావు నామాంకితుడైన ఘంటసాల, బాల్యం నుండే సంగీతం పట్ల మక్కువ కలిగి ఉన్నారు. కచేరీలలో తండ్రి మృదంగం సహకారం అందించడానికి వెళుతూ, కుమారుడిని భుజంపై ఎత్తుకుని పాటలు పాడుకుంటూ తీసుకెళ్ళేవారు. కచేరీలలో నాట్యం చేస్తూ, బాల భరతుడు అనిపించు కున్నారు, తాము గొప్ప సంగీత విద్వాంసుడు కావాలనే తమ 11వ ఏట మరణించిన తండ్రి ఆకాంక్షను సాకారం చేయ దృఢ సంకల్పులై, ఒకసారి ఒక సంగీత కచేరీలో పోటీపడి ఓటమి చెందగా, పట్టుదల మరింత పెరిగి, గురుకులాలలో చేరి, కట్టుబాట్లకు తట్టుకోలేక తిరిగి వచ్చేసారు. కొందరు విద్వాంసుల ఇళ్ళల్లో బట్టలుతికి, వంటచేసి, సంగీతాభ్యాసం చేసి, తర్వాత తమ దగ్గరున్న నలభై రూపాయల విలువైన బంగారు ఉంగరాన్ని కేవలం ఎనిమిది రూపాయలకే విక్ర యించి, ఆంధ్రరాష్ట్రంలోని ఏకైక సంగీత కళాశాల ఉన్న విజయ నగరానికి చేరుకున్నారు. రోజుకో ఇంటిలో భోజనం చేస్తూ, జోలెకట్టి అడుక్కుంటూ, ఎల్లమ్మ గుడిలో తల దాచుకున్న ఘంటసాలను పట్రాయని సీతారామశాస్త్రి యాదృచ్ఛికంగా చూడడం, తన ఇంట ఉచితంగా శిక్షణ నివ్వడానికి శాస్త్రి అంగీకరించడం ఘంటసాల జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన. పేదవాడైన శాస్త్రి, ఘంటసాలకు మధూకర (ఉంఛ వృత్తి) నేర్పించారు. తర్వాత కళాశాలలో చేరి, 4ఏళ్ళ కోర్సును రెండేళ్లకే పూర్తి చేశారు. కొన్నాళ్ళు విజయ నగరంలో కచేరీలు చేసి స్వగ్రామం చౌటపల్లికి చేరుకుని, ఉత్సవాలలో, వివాహ తదితర సందర్భాలలో గాన కచేరీలు చేసి, పాఠాలు నేర్పారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, రెండేళ్ళ అలీపూర్ జైల్లో కఠిన కారాగార శిక్ష అనుభవించారు. 1944 మార్చి 4న తమ మేనకోడలు సావిత్రిని పరిణయమాడారు. తమ వివాహ సందర్భంలో స్వయంగా సంగీత కచేరీ చేశారు. అత్తవారి ఊరిలో సముద్రాల రాఘవాచారిని కలవగా, ఆయన సూచనపై, రెండు మాసాలు కచేరీలు చేసి, సమకూర్చుకున్న డబ్బుతో, అప్పు చేసి మద్రాసుకు చేరుకున్నారు. రాఘవాచారి ద్వారా నాటి సినీ ప్రముఖులైన చిత్తూరు నాగయ్య, బి.ఎన్.రెడ్డిల సమక్షంలో పాటలు పాడి, ప్రశంసాపాత్రు లైనారు. పానగల్ పార్కులో నిద్రిస్తూ సముద్రాల చొరవతో మద్రాసు రేడియో కేంద్రంలో లలిత సంగీత గాయకునిగా అవకాశం పొందారు. కొన్ని గీతాలు రచించి, స్వరకల్పన చేసి, స్టేషన్ ద్వారా పాడారు. తర్వాత కాలంలో భువన విజయం పేరుతో వాటిని గ్రంథస్థం గావించారు. సినిమాలలో చిన్నచిన్న వేషాలు వేసారు. "స్వర్గసీమ" చిత్రంలో తొలిసారి నాగయ్య, బి.ఎన్.రెడ్డిలు అవకాశం ఇవ్వగా, భానుమతితో పాడిన పాటకు 118 రూపాయల పారితోషికం పొందారు. భానుమతి రామకృష్ణలు తీసిన రత్నమాల చిత్ర సహాయ సంగీత దర్శకత్వ అవకాశం పొంది, తర్వాత బాలరాజు, మనదేశం లకు సంగీత దర్శకులైనారు. 1951లో విడుదలైన "పాతాళ భైరవి" ఘన విజయం ఘంటసాలకు ఎనలేని పేరు తెచ్చి పెట్టింది. మల్లీశ్వరి తర్వాత 1953లో దేవదాసు, 55లో అనార్కలి, 57లో మాయాబజార్ లాంటి హిట్ సినిమాలు ఘంటసాలను సాటిలేని మేటి గాయకునిగా నిలబెట్టాయి. 1970 వరకూ హీరో లకు, విలన్లకు, కమేడియర్లకు పాడిన ప్రతి పాటా మాస్టరుదే కావడంతో ఆయన సినీ సంగీత సామ్రాజ్యానికి మకుటం లేని మహారాజయ్యారు. 1970లో పద్మశ్రీ పురస్కారం గ్రహించారు. 71లో ఐరోపా, అమెరికాలలో ప్రదర్శనలు నిర్వహించారు. ఆరోగ్యం క్రమేపీ క్షీణించి చివరకు 1974 ఫిబ్రవరి 11న యావదాంధ్ర సంగీత ప్రియులను శోకసంద్రంలో ముంచి, స్వర్గస్తులైనారు. కరుణశ్రీ, జాషువా, మల్లాది రామకృష్ణశాస్త్రి వంటి వారి ప్రశంసలకు పాత్రులై, వారి రచనలను వీధి పాటలుగా, నూతన ఒరవడితో శైలితో పద్యాలుగా, సామాన్య జన బాహుళ్యానికి అందుబాటులోకి తెచ్చిన ఘనత మాస్టారుడే. సాంప్రదాయ సంగీతానికి భంగం వాటిల్ల నీయకుండా, సామాన్య సంగీత ప్రియులకు సైతం హృదయ రంజకంగా పాడిన "శేషశైలావాసా", "ఏడు కొండ స్వామి", రహస్యం, లవకుశ, నర్తనశాల, ఒకటేమిటి పాడిన పాటలెన్నో పండిత పామర ప్రశంసాపాత్రాలైనాయి. జన్మతః లభ్యమైన సుమధుర గంభీర గాత్రంతో గానం చేసిన "భగవద్గీత అజరామర సుస్వరాన్ని కలిగిన ఘంటసాలను అనునిత్యం స్మరణీయునిగా చేస్తూనే ఉంది.

## శత వసంతాల మాలపల్లి నవల

గాంధేయ వాదిగా, న్యాయ వాదిగా, సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్య యోధుడుగా, ఉద్యమ నాయకునిగా, స్త్రీ విద్య ప్రోత్సాహికునిగా, కాంగ్రెస్ నేతగా, దళిత జనోద్ధారకునిగా, ప్రధానంగా తెలుగు నవలా సాహిత్య వైతాళికుడుగా ఉన్నవ లక్ష్మీ నారాయణ తెలుగు వారికి సుపరిచితుడే. ముఖ్యంగా నాటి సాంఘిక దురాచారాలను ప్రతిబింబించే, మాలపల్లి నవల నాడు ఒక సంచలనమే. సాంఘిక, ఆర్థిక అసమానతలను తొలగించి, కుల వ్యవస్థను నిరసించి, అందరూ సమానులే అన్న భావనతో, అగ్రవర్ణాలు, హరిజనులు అందరూ కలసి మెలసి ఉండాలని కోరుకుంటూ, "మాలపల్లి" అనే విప్లవాత్మకమైన నవలను రచించడం, తన దృక్పథానికి మద్దతుగా, "సహ పంక్తి భోజనాలు" నిర్వహించడం ఆ రోజులలో సాహసమే. మాలపల్లి తెలుగు సాహితీ చరిత్రలోనూ, సామాజిక దృక్పథంలోనూ ఒక నూతన ఒరవడిని సృష్టికి, చర్చోప చర్చలకు కారణభూతమైంది. ఒక దళిత కుటుంబం సమా జంలో కలిసి మెలసి ఉండడానికి చేసే ప్రయత్నం, సదరు ప్రయత్నంలో ఎదురైన చేదు అనుభవాలు, ఆ అనుభవాలతో రాటుదేలిన వ్యక్తులు చైతన్యమై సంఘటి తమై సమాజంలో నిర్లక్షం చేయబడ్డ తమ ఉనికి కోసం, మెరుగైన స్థానం కోసం చేసే పోరాటాలు వంటి అంశాలతో మాలపల్లి నవలలోని పాత్రలు ఉదాత్తంగా చిత్రీకరించ బడ్డాయి. సామాజిక మార్పు కోసం బలహీన దళిత, పీడిత వర్గాలు చైతన్యంతో సుసంఘ టితం కావాలని, పోరాటా లకు సిద్ధపడాలని మాలపల్లి ప్రబోధించింది. 1922లో పల్నాడు పుల్లరి సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టయి రాయ వెల్లూరు జైలుకు ఉన్నవ లక్ష్మీనారాయణ తరలించ బడిన సమయం లోనే అక్కడే తన లక్ష్య



అగ్నిధార న్యూస్ ( సంగారెడ్డి జిల్లా) జహీరాబాద్ నియోజకవర్గ ము, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బీ బీ ఆర్ యస్ వి గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహం మరియు యస్ టి బాయ్స్ హాస్టల్ ను సందర్శించి స్కూల్ పరిసరాలు పరిశీలించి, విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. బీ యర్ యస్ వి గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా బీ యర్ యస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు, సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి పడాల సతీష్ కార్యవర్గ బృందం పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బీ యర్ యస్ వి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజేందర్ నాయక్, బీ యర్ యస్ వి జహీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు రాకేష్, బీ యర్ యస్ వి మరియు బీ యర్ యస్ నాయకులు బండి మోహన్, జె.రవి కిరణ్ , ఓంకార్, ఫయాజ్ అశోక్ రెడ్డి, రవికిరణ్, శివప్ప, మనోజ్ తదితరులు పాల్గోన్నారు.ఈ రాష్ట్రంలో అత్యంత దయనీయమైన పరిస్థితులు ఈ గురుకుల స్కూల్ లో కనిపిస్తునవి.విద్యారులు చెప్పిన పలు విషయాలుమరిముఖ్యంగా సోలార్ ప్లాంట్ పాడు అయిపోయింది. స్కూల్ లో పరిసరాలు శుభ్రంగా లేవు దోమల వలన పలు విద్యార్థులు డెంగు జ్వరము తో బాధపడడం. ఫ్యాన్స్ తక్కువ వున్నవి,టాయిలెట్స్ బాగాలేవు. అని అక్కడ ఉంటున్న విద్యార్థులు తెలిపారు. ప్రభుత్వ ఇక నైనా వసతి గృహాలను బాగు చేసి విద్యార్థుల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయాలని కోరుకుందాం.

## సంపాదకీయం

# నష్టాల మినహాయింపుపై మోడీ ప్రభుత్వ టోకరా

అదాని విద్యుత్‌ను రాజస్థాన్ నుండి సెకి ద్వారా కొనుగోలు చేసే ఒప్పందాన్ని, ధరను సమర్థించుకునేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, డిస్కాంలు, ఎపిఈఆర్‌సి చేసిన వాదనలలో రాజస్థాన్ నుండి ఆంధ్రప్రదేశ్ సరిహద్దు వరకు జరిగే సరఫరాకు పిజిసిఐఎల్‌కు చెల్లించాల్సిన అంతర్ రాష్ట్ర ప్రసార చార్జీలను (ఐఎస్‌టిఎస్) చెల్లించనవసరం లేకుండా కేంద్ర ప్రభుత్వం మినహాయింపు ఇచ్చిందనేది ఒకటి. అదేవిధంగా, ఆ క్రమంలో వాటిల్లే ప్రసార నష్టాల నుండి కూడా మినహాయింపు ఇచ్చిందనేది మరో వాదన. అంటే, ప్రసార నష్టాలను తగ్గించకుండా రాష్ట్రానికి పూర్తిగా అదాని విద్యుత్ సరఫరా జరుగుతుందని దీని అర్థం. అందువల్ల అదాని విద్యుత్ కొనుగోలు లాభదాయకమని వాదించారు. కేంద్ర ప్రభుత్వం కొన్ని షరతులతో పేర్కొన్న గడువులో నెలకొల్పే సౌర, పవన, మరికొన్ని ప్రాజెక్టులకు ఇలాంటి మినహాయింపులను ఇస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. 25 ఏళ్ళ పాటు ఈ మినహాయింపు ఉంటుందని ఉత్తర్వులలో పేర్కొన్నారు. అయితే, ఆ ఉత్తర్వులలో ఈ ప్రసార చార్జీలు, నష్టాలకయ్యే వ్యయాన్ని ఎవరు భరించాలనేది స్పష్టం చేయలేదు. మోడి ప్రభుత్వం అలాంటి వ్యయాన్ని పిజిసిఐఎల్‌కు సర్దుబాటు చేయటం లేదు. పిజిసిఐఎల్‌కు చెల్లించాల్సిన చార్జీలను కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (సిఇఆర్‌సి) నిర్ణయిస్తుంది. ఆ యా రాష్ట్రాలలోని డిస్కాంలు ఇతర రాష్ట్రాలలోని విద్యుత్ ప్రాజెక్టుల నుండి కొనుగోలు చేసే విద్యుత్‌ను ప్రసారం చేసేందుకు అవసరమైన ప్రసార సామర్థ్యానికి పిజిసిఐఎల్‌తో కాంట్రాక్టు చేసుకుంటాయి. ఆ సామర్థ్యం మేరకే అవి సిఇఆర్‌సి నిర్ణయించిన ఐఎస్‌టిఎస్ చార్జీలను చెల్లిస్తాయి. అయితే, సిఇఆర్‌సి ఈ విధానాన్ని మార్చి, ఒక ప్రసార ప్రాజెక్టును నెలకొల్పిన ప్రాంతంలోని రాష్ట్రాల డిస్కాములు అవి పిజిసిఐఎల్‌తో కాంట్రాక్టు చేసుకున్న ప్రసార సామర్థ్యానికే గాకుండా, ఆ ప్రాంతంలోని ప్రసార ప్రాజెక్టు సామర్థ్యానికి అవసరమైన ఐఎస్‌టిఎస్ చార్జీలను చెల్లించాలని రెగ్యులేషన్ తెచ్చింది. గత సంవత్సరాలలో సంబంధిత డిస్కాం ఎక్చేంజిల ద్వారా, మార్కెట్‌లో కొనుగోలు చేసిన విద్యుత్‌ను కూడా పరిగణనలోకి తీసుకుని ఐఎస్‌టిఎస్ చార్జీలను నిర్ణయించే జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్ (జిఎన్‌ఎ) రెగ్యులేషన్ జారీ చేసి, దాని ప్రకారం చార్జీలను నిర్ణయిస్తున్నది. అయితే, మోడి ప్రభుత్వం పైన పేర్కొన్న ఐఎస్‌టిఎస్ చార్జీలు, ప్రసార నష్టాల మినహాయింపులను ఎలా సర్దుబాటు చేయాలనే అంశాన్ని రెగ్యులేషన్‌లో, తన చార్జీల ఉత్తర్వులలో సిఇఆర్‌సి దాటవేసింది. వాటికయ్యే వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం భరించాలని ఎక్కడా పేర్కొనలేదు. సిఇఆర్‌సి అడ్డగోలు విధానాన్ని సవాలు చేస్తూ పలు రాష్ట్రాల డిస్కాంలు దాఖలు చేసిన పిటిషన్లపై న్యాయపరమైన వివాదాలు నడుస్తున్నాయి. మోడి ప్రభుత్వం, సిఇఆర్‌సి ఇలాంటి మోసపూరిత వైఖరులతో వ్యవహరించటం వల్ల, ప్రకటించిన ఐఎస్‌టిఎస్ చార్జీల, ప్రసార నష్టాల మినహాయింపుల ప్రయోజనాలు వినియోగదారులకు దక్కకుండా పోతున్నాయి. ఆ మినహాయింపులకయ్యే వ్యయం కూడా సిఇఆర్‌సి కనీసపాటి నిజాయితీ లేకుండా అనుసరిస్తున్న అడ్డగోలు విధానంతో విద్యుత్ వినియోగదారులపై పడుతున్నది. అంటే, మోడి ప్రభుత్వం ప్రకటించిన మినహాయింపులు మిథ్యగా మారాయి. ఇలాంటి మినహాయింపులను ఇస్తున్నట్లు ప్రకటించిన మోడి ప్రభుత్వం అవి అమలు జరగకుండా చేసి వినియోగదారులకు ప్రయోజనం కల్పించినట్లు ప్రచారం చేసుకుంటూ టోకరా వేస్తున్నది. అదాని ప్రాజెక్టుల, అలాంటి ఇతర ప్రాజెక్టుల సౌర విద్యుత్ చార్జీలు ఇలాంటి మినహాయింపులతో చవకగా ఉంటాయని మభ్యపెట్టడానికి మోడి ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తున్నది. అదాని సౌర విద్యుత్ ప్రసారానికి ఐఎస్‌టిఎస్ చార్జీలు, ప్రసార నష్టాలకు యూనిట్‌కు కనీసం రూ.2.20 అవుతుందని కన్సల్టెంట్లు, ఇంజనీర్ల అంచనా. దాని ఆధారంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత జులై తొమ్మిదిన రాష్ట్రంలో విద్యుత్ రంగ పరిస్థితిపై విడుదల చేసిన శ్వేత పత్రంలో సెకి ద్వారా కొనే సౌర విద్యుత్‌కు జిఎన్‌ఎ (ఐఎస్‌టిఎస్) చార్జీల నిమిత్తం ఏడాదికి రూ.3000–3500 కోట్ల మేరకు అదనపు భారం పడుతుందని అంచనా చూపారు. అంటే, 25 ఏళ్ళలో ఈ అదనపు భారం రూ.75,000–87,500 కోట్ల మేరకు ఉంటుంది. ఇదిగాక, అదాని సౌర విద్యుత్ కొనుగోలు వల్ల, అధిక రేటు, సెకి కమిషన్, థర్మల్ విద్యుత్ బ్యాకింగ్ డౌన్‌కు చెల్లించాల్సిన స్థిర చార్జీలు, మార్కెట్లో విద్యుత్ కొనుగోలుకు అయ్యే అదనపు వ్యయం, రాష్ట్ర సరిహద్దు నుండి రాష్ట్రమంతటా ఆ విద్యుత్ సరఫరాకు అదనంగా అయ్యే ప్రసార, పంపిణీ నష్టాలు, తదితరాలను కలుపుకుంటే, 25 ఏళ్ళలో అదనపు భారం ఇంకా చాలా అధికంగా ఉంటుంది. మోడి ప్రభుత్వం ప్రకటించిన మినహాయింపులు అమలు కావు గనకే చంద్రబాబు నాయుడు ఈ అదనపు భారాల అంచనాలను శ్వేత పత్రంలో చూపారు. అదాని సౌర విద్యుత్ కొనుగోలుకు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని యూనిట్‌కు రూ.5కు పైగా భారం వినియోగదారులపై పడుతుంది. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రకటించిన పునరుత్పత్తి అయ్యే విద్యుత్ విధానంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిదారులకు అనేక రాయితీలను, మినహాయింపులను, ప్రోత్సాహకాలను ప్రకటించారు. అయితే, వాటికయ్యే వ్యయాన్ని ఎవరు భరించాలనేది పేర్కొనకుండా దాటవేశారు. అప్పటి ఎపిఈఆర్‌సి కూడా వాటికి సంబంధించి జారీ చేసిన రెగ్యులేషన్‌లలో ఆ వ్యయాన్ని ఎవరు భరించాలనేది పేర్కొనకుండా దాటవేసింది. ఆచరణలో ఆ భారాలన్నిటిని వినియోగదారులపై మోపుతూ వస్తున్నారు. ఆవిధంగా మోడి, చంద్రబాబు ఒక తానులోని ముక్కలే. శ్వేత పత్రంలోను, దానిని విడుదల చేస్తూ మీడియాతో మాట్లాడినపుడు చంద్రబాబు అదాని పేరును, మోడి ప్రభుత్వ టోకరాను ప్రస్తావించకపోవటం గమనార్హం.

# రామగుండానికి కొత్త వెలుగులు నింపుతున్నాం





## రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** గత పాలకుల నిర్లక్ష్యంతో చీకట్లు నిండిన రామగుండం నగరంలో కొత్త విద్యుత్ ప్రాజెక్ట్ లతో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని రామగుండం శాసన సభ్యులు ఎం . ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తి కావస్తున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో కార్యాలయ ఆవరణలో మంగళ వారం అర్బన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ బొందల గడ్డగా మారిన రామగుండం నగరానికి పునర్వైభవం తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహకారంతో కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో ప్రారంభం కానున్న 3 %ి% 800 మెగా వాట్ల విద్యుత్ ప్రాజెక్ట్ తో పాటు స్వశక్తి మహిళా సంఘాల ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్ లను కూడా ఏర్పాటు చేయించనున్నట్లు తెలిపారు. సుమారు 30 వేల కోట్లతో కొత్త విద్యుత్ ప్రాజెక్ట్ లు ఏర్పాటు చేయించి 40 వేల మందికి స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంపొందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. పాడు పడిన క్వార్టర్ లను తొలగించి షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించి తక్కువ అద్దెతో చిరువ్యాపారులకు ఇప్పించే ప్రయత్నం చేస్తుంటే గిట్టని వారు రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. రోడ్ల విస్తరణలో ఏ ఒక్క పేద వాడికి నష్టం జరగదని అన్నారు. రామగుండం లోని స్వశక్తి మహిళలను బడావ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దడానికి బ్యాంకర్ల సహకారంతో సబ్సిడీ రుణాలు మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు.స్వశక్తి మహిళలకు ప్రమాద బీమా , ఋణ భీమా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఏడాది పాలనలో తమ ప్రభుత్వం హామీ ఇచ్చిన గృహ జ్యోతి , మహా లక్ష్మీ వంటి ఆరు గ్యారంటీలతో పాటు ఋణ మాఫీ , సన్న వరికి బోనస్ , , 835 కోట్ల సి ఎం రిలీఫ్ ఫండ్ ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు , అభివృద్ధి పనులు అమలు చేస్తున్నదని అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభకు భారీ ఎత్తున తరలివచ్చి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలపాలని అన్నారు.

రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ మాట్లాడుతూ రామగుండం నగరంలో ఈ ఒక్క ఏడాది లోనే మునుపెన్నడూ లేనంత అభివృద్ధి జరిగిందని అన్నారు. శాసన సభ్యుడిగా ఎం . ఎస్ . రాజ్ ఠాకూర్ ఎన్నికైన వెంటనే సుమారు రూ 250 కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించడంతో నగరంలో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. ఎం ఎల్ ఎ చొరవతో నర్సింగ్ కళాశాల ప్రారంభం అయిందని అన్నారు. ఏడాది పాలన పూర్తయిన సంధర్భంగా బుధవారం పెద్దపల్లిలో నిర్వహించే ముఖ్యమంత్రి సభకు భారీ ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలపాలని కోరారు. ఈ సంధర్భంగా స్వశక్తి సంఘాలకు స్త్రీ నిధి ద్వారా మంజూరైన ఒక కోటి రూపాయలు , బ్యాంక్ లింకేజ్ ద్వారా రూ 4 .10 కోట్ల రూపాయల విలువైన చెక్కులను ను ఎం ఎల్ ఎ చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. మహిళా సమాఖ్యలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకోవడానికి 45 టాబ్ లను అందజేశారు. పద్నాలుగు మంది ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు శాలువా కప్పి జ్ఞాపిక ప్రదానం చేశారు. పారిశుద్ధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ కిట్ లను పంపిణీ చేశారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న అన్ని పట్టణ ఆరోగ్య కేంద్రాలు ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , బస్తీ దవాఖాన ల వైద్యులు , సిబ్బంది ఆద్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహి%శీ%చి ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ముగ్గుల పోటీలలో భాగంగా మహిళలు వేసిన రంగవల్లులు అలరించాయి. తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందాల ఆద్వర్యంలో నిర్వహించిన ఆటా పాట ఆకట్టుకుంది . మెప్మా స్వశక్తి మహిళలు సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. . పలువురు స్వశక్తి మహిళలు వివిధ స్టాళ్లలో తాము తయారు చేసిన తినుబండారాలు , తయారు చేసిన వస్తువులతో ప్రదర్శన నిర్వహించారు. ఎం ఎల్ ఎల్ , మేయర్ అన్ని స్టాల్ లను సందర్శించి వారిని అభినందించారు. కార్యక్రమానికి హాజరైన వారందరికీ నగర పాలక సంస్థ భోజన వసతి కల్పించింది . ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , కొలిపాక సుజాత , బాల రాజ్ కుమార్ నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , పొన్నం లక్ష్మణ్ , గణముక్కుల తిరుపతి , మెప్మా డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ సతీష్ బాబు , స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ దుర్గా ప్రసాద్ , మేనేజర్ రాజారావు నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు , ఎగ్జామినర్ సంతోష్ కుమార్ , ఎస్ ఇ శివానంద్ , డి ఇ లు హన్మంతు నాయక్ , జమీల్ , ఎ ఇ మీర్ , సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగ భూషణం , సునీల్ రాథోడ్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా టి ఎం సి ఊర్మిళ , సి ఓ లు , ఆర్ పి లు , మహిళా సమాఖ్యలు , స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు , నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# భారీగా తరలి రండి

కాంగ్రెస్ ఏడాది పాలనలో అద్భుత విజయాలు సాధించాం..
ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతాం..
- అభివృద్ధి పనులకు సీఎంచే శంకుస్థాపన..
-పత్తిపాక రిజర్వాయర్‌పై స్పష్టమైన ప్రకటన..
- - పెద్దపల్లిలో సభను విజయవంతం చేయాలి..
- - ఐటీ- పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**అగ్నిధార న్యూస్ ,(పెద్దపల్లి):** డిసెంబర్ 4 యువశక్తి యువవికాస విజయోత్సవ సభ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, పాల్గొన్నారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. .బుధవారం పెద్దపల్లిలో యువ వికాస విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, వివిధ శాఖల మంత్రులు బహిరంగ సభలో పాల్గొననున్నారని మంత్రి తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపనలు చేయనున్నట్లు పేర్కొన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణంపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేస్తారని తెలిపారు. ప్రాజెక్టు సర్వే కోసం నిధులు కేటాయింపు చేస్తారని వివరించారు. పెద్దపల్లి ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు ప్రకటన కూడా చేయనున్నారని తెలిపారు. పెద్దపల్లి, సుల్తానాబాద్ బైపాస్ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన, జిల్లా కేంద్రంలో రూ. 5కోట్లతో స్వశక్తి మహిళా ప్రాంగణం భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. రామగుండం నియోజకవర్గంలో రూ. 60 కోట్లతో ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణ పనులకు, మంథనిలో ఆర్అండ్‌బీ పెండింగ్ రోడ్ల పూర్తికి శంకుస్థాపనలు చేస్తారన్నారు. రూ. 10 కోట్లతో అంతర్గాంలో, మంథని గంగపురిలో, పోతారం గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లిలో బండ్లవాగు లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పూర్తికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, రామగుండం మున్సిపాలిటీల పరిధిలో రూ. 51 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను సీఎం ప్రారంభించనున్నట్లు వివరించారు. ఓదెల మండలం రూపునారాయణపేట వద్ద మానేరు నదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ. 80 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేస్తారని, కాల్వశ్రీరాంపూర్ నుంచి మొట్లపల్లి రూ. 25కోట్లతో, పీడబ్ల్యూ రోడ్ నుంచి ఎల్లంపల్లి వరకు రూ. 7 కోట్లతో రోడ్ల నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన చేస్తారన్నారు. రూ. 6కోట్లతో గర్రెపల్లి నుంచి ఎలిగేడు వరకు రహదారి విస్తరణ, రూ. 5కోట్లతో హుస్సేన్ మియా వాగుపై హైలెవల్ వంతెన నిర్మాణానికి, రూ. 12 కోట్లతో సుగ్లాంపల్లి నుంచి ధూళికట్ట వరకు రహదారి విస్తరణ పనులకు సీఎం శంకుస్థాపన చెస్తారని మంత్రి తెలిపారు. రామగుండంలో రూ. 60 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు, మంథనిలో బ్రిడ్జి, రోడ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేస్తారని మంత్రి పేర్కొన్నారు. మంథని ప్రభుత్వ ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ పనులకు శంకుస్థాపన చేస్తారని, గుంజపడుగులో 30 పడకల ఆస్పత్రి నిర్మాణం, పెద్దపల్లి 50 పడకల ఆస్పత్రిని 150 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసే పనులను సీఎం ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. పెద్దపల్లి రూరల్, మహిళా, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లతోపాటు ఎలిగేడులో పోలీస్ స్టేషన్ ఏర్పాటు పై ప్రకటన చేస్తారని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణానికి అన్ని హంగులతో పనులు నిర్వహించేలా శంకుస్థాపన చేయడంతోపాటు ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. రూ. 23వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా 2లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. జిల్లాలో 60,619 రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. సీఎం సభలో 500 మందికి సింగరేణి ఉద్యోగాల నియామకాలు, గ్రూప్- 4, ఇతర ఉద్యోగాలు దాదాపు 8500 మందికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందించనున్నట్లు మంత్రి తెలిపారు. సీఎం సభకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని మంత్రి శ్రీధర్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కార్పోరేషన్ల చైర్మన్లు జనక్ ప్రసాద్, ప్రకాశ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాశ్‌రావు, నాయకులు ఊట్ల వరప్రసాద్, బుషనవేని సురేశ్ గౌడ్, రామ్మూర్తి, నూగిళ్ల మల్లయ్య, మస్రత్, సర్వర్ పాషా, ముడుసు సాంబరెడ్డి, బొద్దుపల్లి శ్రీనివాస్, భూతగడ్డ సంపత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంథని మున్సిపాలిటీలో ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు

## - పాల్గొన్న ఐటీ మంత్రి శ్రీధర్ బాబు





**అగ్నిధార న్యూస్ మంథని :**మంథని మున్సిపాలిటీ లోని 11వ వార్డు (పెంజరు కట్ట) ఏరియాలో మూడు షాపులు (మిల్క్ పాయింట్, లేడిస్ ఎంపోరియం, టైలర్ షాప్)లను రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదగా ప్రారంబించారు.

మంథని మున్సిపల్ లో ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు తదుపరి మంథని మునిసిపల్ కార్యాలయములో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. మొదటగా మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి సన్మాన కార్యక్రమము, మెప్మా సెక్షన్ వారు నిర్వహించిన బ్యాంకు లింకేజీ 18 సంఘాలకు గాను రూ.2 కోట్ల 40 లక్షలు, పిఎం స్వనిధి నుంచి 20 మందికి రూ.2 లక్షల 30 వేలు లబ్దిదారులకు మంత్రి చేతుల మీదగా చెక్కులను అందజేయడం జరిగింది. అనంతరం మహిళా స్వశక్తి వారు నిర్వహించిన రంగోలి, తెలంగాణా జానపద గేయాలు,ఫుడ్ స్టాల్, చేతి వృత్తుల స్టాల్స్ పెట్టి ప్రత్యేక ఆకర్షనగా నిలిచాయి.అలాగే మునిసిపల్ పారిశుద్య కార్మికులకు మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమాదేవి, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్,వార్డు కౌన్సిలర్స్,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, మెప్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ చర్యల వైఫల్యం వల్లే 7.ఎల్.ఇ.పి లో ప్రమాదం.



## ప్రమాదానికి కారకులైన అధికారుల పై చర్యలు తీసుకోవాలి.
## గుర్తింపు సంఘం ఏఐటీయుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి.రావు డిమాండ్.

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సింగరేణి ఆర్జీ టూ ఏరియా లోని జిడికే 7.ఎల్.ఇ.పి లో మంగళవారం జరిగిన ఇసుక బంకర్ ప్రమాదం లో హెడ్ ఓవర్ మెన్ సత్యనారాయణ రక్షణ చర్యల వైఫల్యం వల్లే మృతి చెందాడని, అధికారుల నిర్లక్ష్యం చేయడం వల్ల ఇట్టి ప్రమాదం జరిగిందని, ప్రమాదానికి కారకులైన అధికారుల పై చర్యలు తీసుకోవాలని గుర్తింపు సంఘం (సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్) ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి.రావు డిమాండ్ చేశారు. మంగళవారం గోదావరిఖని సెవెన్ ఎల్ ఇ పి లో జరిగిన బంకర్ ప్రమాదం లో హెడ్ ఓవర్ మెన్ మృతి చెందారన్న విషయం తెలిసిన వెంటనే ఆయన గని వద్దకు వెళ్ళి ప్రమాదం వివరాలు తెలుసుకుని అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి లో టెక్నాలజీ మారినా గనుల్లో ఇంకా ప్రమాదాలు జరగడం అధికారులు, కార్మికులు మృతి చెందడం విచారకరమని, మూసి వేసిన గనిని తెరిపించే సమయం లో అధికారులు సరైన రక్షణ చర్యలు చేపట్టలేదని, రక్షణ పరికరాలు తీసుకోవాలని, జాగ్రత్తలు పనులు చేపట్టే విషయం లో అధికారుల నిర్లక్ష్యం ఉందని ఆయన ఆరోపించారు. సింగరేణి లో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ గనుల్లో అధికారులు మరణించడం బాధాకరమని, యాజమాన్యం సరైన రక్షణ చర్యలు చేపట్టక మూలంగా ఇట్టి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే సెవెన్ ఎల్ ఇ పి లో ఇసుక బంకర్ ప్రమాదం లో హెడ్ ఓవర్ మెన్ సత్యనారాయణ మృతి చెందారని ఆయన ఆరోపించారు. సత్యనారాయణ మృతి కి కారకులైన అధికారుల పై యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సత్యనారాయణ మృతి కి ఏఐటియుసి సంతాపం వ్యక్తం చేస్తుందని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటీయుసి ఆర్జీ వన్, టూ, త్రీ బ్రాంచి కార్యదర్శులు ఆరెల్లి పోషం, జీగురు రవిందర్, ఎం.రాంచంద్రా రెడ్డి, నాయకులు మాదన మహేష్, రంగు శ్రీనివాస్, అన్నారావు, శ్యాంసన్, గొడిశల నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు ప్రతిష్ట బందోబస్తు



## . రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** నేడు గ్రూప్-4 తో పాటుగా వివిధ పరీక్షల ద్వారా రిక్రూట్ అయిన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రలను ముఖ్యమంత్రి అందజేతతోపాటు పలు అబివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలలో భాగంగా పెద్ద కల్వలలో ముఖ్యమంత్రి పర్యటన ఉన్నందున పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా పెద్దపల్లి రంగంపల్లి లోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్లో బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి సిపి భద్రతారమైన సూచనలు ఇచ్చారు. అనంతరం సిపి మాట్లాడుతూ. మొత్తం 2000 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఎస్పి లు-07, అదనపు ఎస్పీ లు- 03, డి.ఎస్.పి/ ఏసీపీలు - 15, సిఐ లు-.48, ఎస్సై లు ు124, మహిళా ఎస్ఐ లు ు15, ఏ ఎస్ ఐ/ హెచ్ సి లు -316., పిసి లు - 846, హెచ్ జి - 384 మంది, క్యూఆర్టి మెంబెర్స్ ు70, స్పెషల్ పార్టీ లు -10 పోలీసు అధికారులు సిబ్బందితోలి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిపి తెలిపారు. పెద్దపల్లి కలెక్టరేట్ లోని హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్, శిల పలకాల ప్రారంభోత్సవాల, రుప్ టాప్, పబ్లిక్ మీటింగ్, డయాస్, పార్కింగ్ ప్రాంతాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇచ్చారు. పోలీసు బందోబస్తును సెక్టార్లుగా విభజించి డి.ఎస్.పి/ ఏసిపి లు ఇంచార్జ్ లుగా బారి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రోప్ పార్టీలు, రోడ్ ఓపెనింగ్ పార్టీ లు, పెట్రోలింగ్ పార్టీలు, ట్రాఫిక్ డైవర్షన్, పికేటింగ్, బిడి టీమ్స్ మొదలగు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ సెక్టర్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని సిపి తెలిపారు. సిపి ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్, మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్, కొమరం భీం ఆసిఫాబాద్ ఎస్పీ శ్రీనివాస్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సీ. రాజు, రాజన్న సిరిసిల్ల అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎసిపిలు, సీఐ లు, ఎస్ఐ లు బందోబస్త్ హాజరైన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# “బజార్ బంద్” సక్సెస్





## = చిరు వ్యాపారులకు అండగా బి.ఆర్.ఎస్ పార్టీ

## = వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపాలి వారికి నష్ట పరిహారం చెల్లించాలి

## = రామగుండం మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** చిరు వ్యాపారులకు న్యాయం జరుగాలనీ వారికి ప్రత్యామ్నాయం చూపాలనీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బి.ఆర్.ఎస్ పార్టీ

మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపు మేరకు మంగళవారం ఎన్టీపీసీ గోదావరిఖని బజారు బంద్ వ్యాపారులు స్వచ్చందంగా బంద్ పాటించారు. బి.ఆర్.ఎస్ పార్టీ ఎన్టీపీసీ గోదావరిఖని బజార్ బంద్ సక్సెస్ అయ్యింది. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నేతృత్వంలో బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు బైకులపై వ్యాపార కుడళ్లో తిరుగుతూ బంద్ కు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ మాట్లాడుతూ... నిర్బంధ పాలన సాగుతుంది ప్రజల భయాందోళనలో బతుకుతున్నారు. అభివృద్ధి సుందరీకరణ పేరుతో 50 ఎళ్లుగా ఉంటున్న చిరువ్యారుల దుకణాలు నిరంకుశంగా కుల్చి వేస్తున్నారన్నారు. గాంధీ మార్కెట్ ఎన్టీపీసి చిరువ్యాపారుల దుకణాలు కులగొట్టారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారేంటీలు రైతు భరోసా రైతు రుణమాఫీ 4 వేలు ఫించన్ పెంపు మహిళలు 2500 రూపాయలు తదితర హామిలను అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మైసం చేసిందని కాంగ్రెస్ ప్రజ వంచనను నిరసిస్తూ బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపడుతున్నమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎందుకు విజయ్యోత్సవ సంబురాలు జరుపుకుంటూన్నరో ప్రజలకు తెలుపాలని... ప్రజలకు ఇచ్చిన హామిలు అమలు చేయకుండా వంచించినందుకా... మహిళలు 25 వందలు ఇవ్వనందుకు సంబురాలు జరుపుకుంటున్నారా... వృద్దులకు 4000 వేలు ఫించన్ ఇవ్వనందుకా సంబురాలు జరుపుకునేదని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామిలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో నాయకులు నారాయణదాసు మారుతి అచ్చె వేణు చల్లా రవీందర్ రెడ్డి బోడ్డుపల్లి శ్రీనివాస్ సట్టు శ్రీనివాస్ బొబ్బలి సతీష్ ఆర్శనపల్లి శ్రీనివాస్ జక్కుల తిరుపతి కుడుదుల శ్రీనివాస్ జడ్సన్ సారయ్య కొడి రామకృష్ణ వెంకన్న అవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్టిఐ కమిషనర్లను ఏర్పాటు చేయాలి



## ఏడాదైనా వివిధ శాఖల%ష్ట్ర%ను పూర్తి చేయకపోవడం విడ్డూరం?

## సమాన పరిపాలనలో జరగాలంటే అన్ని శాఖలు బాధ్యులు ఉండాలి

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్

**అగ్ని ధార న్యూస్ హైదరాబాద్ జిల్లా:** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా మాదగోని సత్యం నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాదగోని సత్యం మాట్లాడుతూ సమాచార హక్కుచట్టం కమిషనర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టిఐ కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ లు లేక వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి అని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి అని అన్నారు. తెలంగాణ లో వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయలలో ఎన్నో ఆర్టీఐ దరఖాస్తులకు సరైన సమాధానాలు ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలకు అధికారులు స్పందించక నిర్లక్ష్యం చేస్తూ దరఖాస్తులు వేలల్లో పెండింగ్ లో ఉన్నాయి అని అన్నారు. ఆర్టీఐ దరఖాస్తులకు స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, యాదగిరి ముదిరాజ్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

## : పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ అడ్వైజరి.



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో శాంతిభద్రతలకు విఘాత కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రామగుండం సిపి ఏం శ్రీనివాస్ ఐపిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 4న అనగా నేడు పెద్దపల్లి లో గ్రూప్ -%×ం% అభ్యర్థులకు నియామక పత్రాల అందచేత, పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల నేపధ్యంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సామాన్య ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య కలగకూడదని ప్రజల సౌకర్యార్థం ముందస్తుగా ట్రాఫిక్ డైవర్షన్స్ గురించి పోలీస్ వారి సూచనలు ఇవ్వడం జరుగుతుందని , నేటి ఉదయం నుండి ట్రాఫిక్ డైవర్షన్స్ ఏర్పాటు చేయడం జరుగుతోందనీ ప్రజలందరూ సహకరించగలరని విజ్ఞప్తి చేశారు. 10 గంటల నుండి ముఖ్యమంత్రి పర్యటన ముగింపు వరకు ప్రజలు కింద తెలిపిన ఇతర ప్రత్యామ్నాయ రవాణా మార్గాలు చూసుకోవాలని పోలీస్ వారు సూచించినట్లు తెలిపారు

ట్రాఫిక్ డైవరషన్ లు? రామగుండం నుండి కరీంనగర్ వైపు వెళ్ళు అన్ని వాహనాలు ధర్మారం-%శ% రోడ్(బసంత్ నగర్) ద్వారా కుక్కలగూడూరు, రాజారాంపల్లి, ధర్మారం, చొప్పదండి ద్వారా కరీంనగర్ వైపు వెళ్ళాలి.

మంథని వైపు నుండి కరీంనగర్ వైపు వెళ్ళు భారీ వాహనాలు అప్పన్నపేట, ధర్మారం-%శ% రోడ్(బసంత్ నగర్) ద్వారా కుక్కలగూడూరు, రాజారాంపల్లి, ధర్మారం, చొప్పదండి ద్వారా కరీంనగర్ వైపు వెళ్ళాలి.

మంథని వైపు నుండి కరీంనగర్ వైపు వెళ్ళు 4 వీలర్లు అప్పన్నపేట నుండి ఎడమ వైపు తీసుకుని బొంపల్లి, దొంగతుర్తి, ధర్మారం, చొప్పదండి ద్వారా కరీంనగర్ వైపు వెళ్ళాలి.

కరీంనగర్ నుండి రామగుండం, మంథనివైపు వెళ్ళు భారీ వాహనాలు ముగ్దుంపూర్-%శ% రోడ్ నుండి కరీంనగర్-లక్సెట్టిపేట రోడ్ ద్వారా చొప్పదండి, ధర్మారం, రాజారాంపల్లి వద్ద కుడి వైపు తీసుకుని కుక్కలగూడూర్, ధర్మారం-%శ% రోడ్ ద్వారా రాజీవ్ రహదారి (కరీంనగర్-రామగుండం) కు చేరుకుని రామగుండం, మంథనివైపు వెళ్ళాలి.కరీంనగర్ నుండి పెద్దపల్లి, రామగుండం వైపు వచ్చే 4 వీలర్ లు సుల్తానాబాద్ మండలం నారాయణపూర్-%శ% రోడ్ నుండి నారాయణపూర్, కోదురుపాక, నిమ్మనపల్లి, పెద్దపల్లి సాగర్ రోడ్ , జూనియర్ కాలేజ్ రోడ్(ఎంబి గార్డెన్ రోడ్), అయ్యప్ప జంక్షన్ ద్వారా రామగుండం మంథని వైపు వెళ్లవచ్చు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా కార్యక్రమాలు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి హెచ్చరించారు. చట్టవ్యతిరేక, ప్రజా శాంతి కి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణం ఉండాలని అన్ని వర్గాల ప్రజలు శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా పోలీసులతో సహకరించాలని సిపి కోరారు.

# పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలి



## తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ వనపర్తి జిల్లా కార్యనిర్వాహక సమావేశంలో తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ వెంకట రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం ముగిసింది. కానీ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చినహామీలు, వారి మేనిఫెస్టోలో పెట్టిన హామీలు అమలు చేయడందని వెంటనే 4డి ఏ , పి ఆర్ సి అమలు చేయడం, పెండింగ్ జీపీఫ్ పార్ట్ఫైనల్స్ విడుదల, మెడికల్ బిల్స్, ఇ కుబేర లో ఉన్న సప్లమెంటరీ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. తపస్ మహాధర్నా డిసెంబర్ 17 న హైదరాబాద్ లో ఇందిరా పార్క్ దగ్గర తపస్ మహా ధర్నా ఉంటుందని ధర్నా కు అధిక మొత్తంలో ఉపాధ్యాయులు పాల్గొని మహాధర్నాను విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సిజి విష్ణువర్ధన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరప్రసాద్ గౌడు దామోదర్ రెడ్డి జిల్లా కార్యవర్ కావలి శ్రీనివాస్ గారు జిల్లా ఉపాధ్యక్షులు దేవన్న మనో

# శ్రీకాంత్ చారి కి నివాళు లర్పించిన ఎండపల్లి మండల విశ్వకర్మ కుల స్థులు



**అగ్నిదారన్యూస్ ::ఎండపల్లి:** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు మలిదశ ఉద్యమంలో తొలి అమరుడుగా చరిత్రకెక్కిన కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి వేడుకలో భాగంగా మంగళవారం ఎండపల్లి మండల కేంద్రం లోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎండపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఎండపల్లి మండల అధ్యక్షుడు సిపెల్లి శంకర్ విశ్వకర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అగ్ని మంటలకి ఆహుతైన విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన కాసోజు శ్రీకాంతాచారి ఆత్మసాక్షితో సిద్ధించి, పురుడు పోసుకున్న తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ దళపతి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శ్రీకాంతచారిని కానీ ఆయన కుటుంబాన్ని కానీ, శ్రీకాంతచారి కులాన్ని కాని ఏకోశా పట్టించుకోలేదని దాని పర్యవసానంగానే తెలంగాణ రాష్ట్రంలో ఆ పార్టీ తుడిచిపెట్టుకు, నామ రూపాలు లేకుండా పోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో కొలువుతీరిన కాంగ్రెస్ పార్టీ ఐన విశ్వబ్రాహ్మణ కులం గూర్చి పట్టించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సీపెల్లి శంకర్ విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఎండపల్లి మండల అధ్యక్షుడు సీపెల్లి శంకర్, ప్రధాన కార్యదర్శి మడుప మనోహర్, కోశాధికారి నాగసముద్రాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మడుప రవి, ప్రచార కార్యదర్శి ఆవుల జయం, విశ్వబ్రాహ్మణ మాతృ సంఘం ఎండపల్లి ఉపాధ్యక్షుడు తిప్పర్తి సత్యనారాయణ, మడుప బ్రహ్మయ్య, తిప్పర్తి గౌరయ్య, సింహరాజు శ్రీనివాస్ మరియు విశ్వబ్రాహ్మణ సంఘం ఎండపల్లి పట్టణ అధ్యక్షుడు మడుప శ్రీకాంత్, పాములపర్తి సురేష్, పాతగూడూరు చింతల రమేష్, విశ్వబ్రాహ్మణ సంఘం కొండాపూరు గ్రామ అధ్యక్షుడు మడుప రాయ్య, రాజారాంపల్లి గ్రామ కోశాధికారి మడుప నాగభూషణం, విశ్వబ్రాహ్మణ సంఘం కొత్తపేట గ్రామ అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్, చింతల హరీష్, చొప్పదండి రవిందర్, గొల్లపల్లి రాము పాల్గొన్నారు.

# రోజు కు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి.



**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ 16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీయాలి.ఉత్పత్తిలో నాణ్యత,రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి.ఏరియా జీఎం లకు సీ.ఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు.

పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ దృష్టిలో ఉంచుకుని సింగరేణి తో ఒప్పందం ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరిపడా బొగ్గును సరఫరా చేసేందుకు వీలుగా రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు.బొగ్గు ఉత్పత్తి సాధనకు వీలుగా రోజుకు 16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలన్నారు.ఈ ఆర్థిక సంవత్సరం లో మిగిలి ఉన్న 120 రోజుల్లో ప్రతీ నిమిషం విలువైనదని ఉత్పత్తి లక్ష్య సాధన కు అన్ని ఏరియా లు సమష్టిగా కృషి చేయాలన్నారు. మంగళవారం అన్ని ఏరియాల జీఎం లతో ఉత్పత్తిపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.గనులలో ప్రతీ నిమిషం ఉత్పత్తికి కీలకమైనదని,ఆలస్యంగా ఉత్పత్తి కార్యకలాపాలు జరగకుండా ప్రతీ గని మేనేజర్,ప్రాజెక్టు అధికారి చొరవ తీసుకోవాలన్నారు. ఉదయం 7 గంటల వరకు అందరు అధికారులు గనుల వద్దకు చేరుకుని కార్మికులకు దిశా నిర్దేశం చేయాలని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ విధిగా 8 గంటల పాటు పని చేసేలా చూడాలని,క్రమశిక్షణ పాటించకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.కంపెనీ యంత్రాల పనితీరును మెరుగుపరచాలని, కనీసం 18 గంటలు వినియోగించేల చూడాలన్నారు.అదే సమయంలో ఉత్పత్తి సాధనలో నాణ్యతకు, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడం ద్వారా సింగరేణి వినియోగ దారులను కాపాడుకో గలమని పోటీ మార్కెట్లో నిలదొక్కుకోగలమన్నారు. స్వీయ రక్షణ కు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, తద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు.

నూతన ప్రాజెక్టులైన కొత్తగూడెం లోని వీకే ఓసీ, ఇల్లందు లోని రోంపేడు ఓసీలో వచ్చే మూడు నెలల్లో ఉత్పత్తి ప్రారంభమయ్యేలా చూడాలన్నారు.అదే సమయంలో ఒడిశా నైనీ బ్లాక్లో చెట్ల గణన కొంత పూర్తయిన నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తితో ముడిపడిన ఇతర కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశం లో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, వేంకటేశ్వరరెడ్డి,జీ.ఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) డి.రవిప్రసాద్, కార్పోరేట్ జీఎంలు,ఏరియా జీఎంలు పాల్గొన్నారు.

# రామగిరి లో దివ్యాంగుల దినోత్సవం.



**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రత్నాపూర్ లోని రామగిరి మండల విద్యావనరుల కేంద్రంలో మంగళవారం తల్లిదండ్రులకు ఆహహన సదస్సు నిర్వహించటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ. కొమురయ్య మాట్లాడుతూ దివ్యాంగుల తల్లితండ్రులకు అవగాహన కల్పించారు. దివ్యాంగులను పోత్సహించినట్లైతే అనేక రంగాలలో రానించ గలుగుతారన్నారు.వారిని నిరుత్సాహ పరచకుండా వారిలో ప్రతిభను వెలికితియాలని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల కల్వచర్ల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తూము శోభన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వము ద్వారా అందుతున్నటువంటి ఉపకరణాలు చెవి యంత్రాలు బ్యాటరీ సైకిళ్లు తదితర ఉపకరణాలు,అలాగా ప్రభుత్వం ఇచ్చే అలవెన్సుల గురించి వివరించారు.అలాగే దివ్యాంగత్వం అనేది ఒక అవరోధం కాదు దాన్ని అధిగమించవచ్చని ప్రపంచ మేధావులైన స్టీఫెన్ హాకింగ్,థామస్ అల్వా ఎడిసన్,హెలేన్ కిల్లర్ లాంటి ప్రముఖుల జీవితాల గురించి తల్లిదండ్రులకు వివరించారు.వివిధ రకాల సలహాలు,సూచనలను అందజేశారు.ఈ కార్యమంలో రత్నాపూర్ యుపిఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బుర్రి శ్యామ్ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలను తల్లిదండ్రులు ప్రేమ,ఆప్యాయలతో చూస్తూ వారిని కూడా అన్నిరంగాలలో ముందుండెలా తీర్చవచ్చునని అన్నారు. తదనంతరము దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించి,గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.కో ఆర్డినేటర్ ఈ.రజిత,ఐ.ఈ. ఆర్.పి బి.రజిత, సీ.ఆర్.పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన వార్షికోత్సవాలు కావు ప్రజా వంచనకు వార్షికోత్సవాలు

### విజయోత్సవాలకు ప్రజల సొమ్ము దుర్వినియోగం

### పాత నిధులు నిలుపుకోలేదు కొత్త నిధుల ఊసులేదు

### వనపర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** మంగళవారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్వగృహంలో గట్టు యాదవ్ ప్రెస్ మీట్ నిర్వహించడమైనది ఈ సమావేశంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టి యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్నది ప్రజా పాలనకు వార్షికోత్సవాలు కావు ప్రజా వంచనకు వార్షికోత్సవ వాలని ఆయన అన్నారు,ఏమి సాధించారనిఎం.ఎల్.ఏ, చైర్మన్ విజయోత్సవాలు జరుపుతున్నారో ప్రజలకు చెప్పాలని అయన డిమాండ్ చేశారు. రోడ్ల విస్తరణ పూర్తి చేస్తామని చెప్పి 10శాతం మిగిలిఉన్న రోడ్ల విస్తరణ పూర్తిచేయడానికి చేత కాలేదని ఎద్దేవా చేశారు. సుందరంగా చేసిన రువులను పట్టించుకొనే నాథుడు లేదు అని అన్నారు. 2ఏండ్లు కరోనా వచ్చిన మిగిలిన రెండు సంవత్సరాలలో పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని రోడ్ల విస్తరణ 90శాతం పూర్తి చేశామని కేవలం పానగల్ రోడ్,కర్నూల్ రోడ్ కొంత బాగం మిగిలిపోయిందని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నాయకులు నేటికీ పూర్తి చేయలేదని అన్నారు. మున్సిపల్ చైర్మన్ గా 52 కోట్ల టీ .ఫ్ .ఐ .డి .సి తెచ్చిన నిధులు,%హా.ఐ.ఖీ% కింద 22కోట్లు మంజూరు చేసిన నిధులు కూడా ఖర్చు చేయలేని దుస్థితి మీదని విమర్శించారు.

మున్సిపల్ చైర్మన్ కీలుబొమ్మ మాదిరి ఒక కాంగ్రెస్ నాయకుడు చేతిలో మారారని మున్సిపల్ కార్యాలయాన్ని ఒక



రాజ్యాంగేత్తర శక్తికి అప్పజెప్పరాని అన్నారు. రేవంత్ రెడ్డి పిట్టల దొరలాగ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు మహిళలకు 2500

కళ్యాణ లక్ష్మితో పాటు తొలం బంగారం ఉచిత కరెంటుఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం విద్యార్థులకు స్కూటీ,ల్యాప్ రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చి విజయోత్సవాలు చేయాలని డిమాండ్ చేశారు. వాకిటి.శ్రీధర్ మాట్లాడుతూ 14ఏండ్ల ఉద్యమం,10ఏండ్ల అధికారంలో కె.సి.ఆర్ బంగారు తెలంగాణ దిశగా రాష్ట్రాన్ని మార్చారని,పాత సంక్షేమ పథకాల కు కోత విధించి కొత్త పథకాలు అమలు చేయకుండా రాష్ట్రాన్ని తిరోగమన దిశలో నడుపుతున్నారని విమర్శించారు.రేవంత్ రెడ్డి ప్రజలని వాగ్దానాల మత్తులో ముంచి 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను హరిగోస,పెడుతున్నారని,రేవంత్ రెడ్డిని తిట్టిన తిట్లు ఏ ముఖ్యమంత్రిని ప్రజలు తిట్టలేదని అన్నారు. ఇవ్వాళ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినా మున్సిపల్ నిధులు వెచ్చించి విజయోత్సవాలు చేయడం ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు.

మున్సిపల్ లో చిన్న గుంట పూడ్చడానికి,ట్యూబ్ లైట్ వేయడానికి కూడా నిధులు లేకుండా దోచుకుంటున్నారని నేను కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడంతో ట్యూబ్ లైట్లు వేశారని ఎగతాళి చేశారు. మున్సిపల్ నిధులతో అద్వటే జిలు ,విందులు,వినోదాలు చేయడానికి సిగ్గు ఉండాలి అని ఆరోపించారు. మున్సిపాలిటీ ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మార్చారని అన్నారు. తమ హయాములో మంజూరు అయిన %×.౧% టవర్ వెనక్కి పంపియడంతో విద్యార్థులు జీవితాలతో అడుకున్నారని అన్నారు. బి.ఆర్.ఎస్ పాలకవర్గాన్ని అక్రమంగా దించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులు ఎంత అభివృద్ధి సాధించారో ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు.

నాగన్న యాదవ్, తిరుమాల్ మాట్లాడుతూ నిధుల లేమితో ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నామని అన్నారు.కౌన్సిలర్స్ కు విలువలేకుండా వుంది అని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మార్చారని అన్నారు.

ఈ సమావేశములో నందిమల్ల.అశోక్, కంచె.రవి,స్టార్.రహీమ్, జాతృనాయక్,సూర్యవంశపు.గిరి,చిట్యాల.రాము,సయ్యద్.జామీల్, జె.శ్రీను,వజ్రాల.రమేష్,తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభను విజయవంతం చేయండి.

### కార్మిక లోకానికి జనక్ ప్రసాద్ పిలుపు

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ మరియు ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన యువ వికాసం సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన

స్థానిక శాసన సభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ హాజరయ్యారుఈ సందర్భంగా జనక ప్రసాద్ మాట్లాడుతూ%ౌ

%తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.రైతు సంక్షేమం కోసం రైతు రుణమాఫీ , మహిళల సంక్షేమం కోసం గృహలక్ష్మి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం , 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ , యువకుల కోసం ఉద్యోగ నోటిఫికేషన్లు, ఇలా అనేక పథకాలు అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ అయిన కార్మికుల సొంత ఇంటి కల , పెర్క్స్ మీద ఇన్కమ్ ట్యాక్స్ మాఫీ గురించి ప్రభుత్వ తో మాట్లాడటం జరిగిందని త్వరలోనే ఆచరణ కాబోతుందని తెలిపారు. అంతే కాకుండా తెలంగాణ లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ముఖ్యంగా కార్మికుల కృషి వల్ల ఎన్నడూ లేని విధంగా సింగరేణి లో అత్యధిక ఉత్పత్తి, ఉత్పాదక మరియు లాభాలు గడించిందని తెలిపారు. ప్రభుత్వం కూడా సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితి 35-40 ఏళ్ల పెంపు , రామగుండం లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ , 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్లు , ఒడిసా లో నైని ప్రాజెక్టు నిర్మాణం , స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటు , కోటి రూపాయల ప్రమాద భీమా , స్థానికులకే 80% ఉద్యోగాలు , సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం, బీసీ లైజనింగ్ ఆఫీసర్ నియామకం వంటి అనేక కార్యక్రమాలు చెప్పటామని సింగరేణి కార్మికులకు గతంలో కన్నా ఎక్కువ 796 కోట్లు లాభాలు ఇవ్వటం తో పాటు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గార్ల కృషి ఫలితంగా కాంట్రాక్టు కార్మికుల కి కూడా లాభాలలో నుండి 5000 రూపాయలు ఇప్పించామని. అలాగే భవిష్యత్ లో కూడా రామగుండం లో 1000 క్వార్టర్లు తో గేటెడ్ కమ్యూనిటీని తరహా నిర్మాణాలు చేపడతామని హామీ ఇచ్చారు.

4 వ తేదీన జరిగే యువ వికాసం సభ కి పెద్ద సంఖ్యలో కార్మికులు, యువకులు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు కార్యక్రమంలో , సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహా రెడ్డి ,ధర్మపురి, కాంపెల్లి సమ్మయ్య,

జెట్టి శంకర్ రావు, కలవేన శ్యామ్ , భూచయ్య, సదానందం ,రఘుపతి రెడ్డి , జనరల్ సెక్రటరీలు వంగ లక్ష్మిపతి గౌడ్,ఎండీ అక్రమ్ పసునూటీ రాజేందర్,వికాస్ కుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి దాస్, రీజినల్ జనరల్ సెక్రటరీ ఆరెల్లి పోషం.చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామిశెట్టి నరేందర్, ఏరియా వైస్ ప్రెసిడెంట్లు కొత్త సత్యనారాయణ రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, దేవి భూమయ్య, మధుకర్ రెడ్డి ,పేరం శ్రీనివాస్ , సోషల్ మీడియా ఇంచార్జ్ వేణుగోపాల్ యాదవ్, జాయింట్ జనరల్ సెక్రటరీలు గడ్డం కృష్ణ, దేవులపల్లి రాజేందర్, బత్తుల పోచయ్య,

గారిగ స్వామి , మహిళా అధ్యక్షురాలు శేషా రత్నం, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ పోతరబోయిన సమ్మయ్య యాదవ్ %ఒ% తిరుపతి రాజు,, సెంట్రల్ సెక్రటరీ , పుట్ట రమేష్, మంద రమేష్,బ్రాంచ్ సెక్రటరీలు గుండేటి శ్రీనివాస్, ఎదులాపురం శ్రీనివాస్ , అల్లావుద్దీన్, తాటి రాజయ్య, సుశీల, లలిత శ్రీ , తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టణంలో ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ



**అగ్నిధారన్యూస్ మందమర్రి డిసెంబర్ 3:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన విజయోత్సవాలలో భాగముగా..మున్సిపల్ కార్యాలయం నుండి, బస్టాండ్ వరకు, విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ చెన్నూరు శాసనసభ్యులు నల్లాల ఓదెలు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సొత్కు సుదర్శన్,ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా కార్యాలయం నుండి మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్లు మున్సిపల్ ఇంజనీర్ సుమతి,మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ .సందీప్, మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ సి.పి కృష్ణ ప్రసాద్,మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్,వి. శ్యాంసుందర్, రఘురాం టీఎంసీ,మెప్మా సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది. తదుపరి కార్యాలయం నందు ఆరోగ్య సిబ్బందిచే, పారి శుధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగినది.తదుపరి పారిశుధ్య కార్మికులకు పి.పీ ఈ కిట్స్,అప్రాన్స్ గన్, షూస్,హ్యాండ్ గ్లౌజులు,సబ్బులు, నూనెలు,ప్రశంసా పత్రములతో సత్కరించడం జరిగినది. అదేవిధంగా... ఎస్. హెచ్ .జి గ్రూప్ సభ్యులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ల చే చెక్కుల పంపిణీ చేశారు.మాజీ శాసనసభ్యులు నల్లాల ఓదెలు చే,పంపిణీ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో.. మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.సుమతి, రెవెన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్,మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. సందీప్,శానిటరీ ఇన్స్పెక్టర్ వి. శ్యాంసుందర్,హెల్త్ అసిస్టెంట్ ఎం.ఏ. సమీర్,జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఏ. నాగిరెడ్డి,సీనియర్ అసిస్టెంట్లు ఏ.రాణి,బి శ్రీనివాస్ బి. లక్ష్మీరాజు,జి. రాజేందర్,జూనియర్ అసిస్టెంట్లు,బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు మొదలగు మున్సిపల్ సిబ్బంది, మెప్మా విభాగం నుండి ఇంచార్జ్ టౌన్షన్ కోఆర్డినేటర్ ఏ. రఘురాం, 24 వార్డుల రిసోర్స్ పర్సన్లు,వార్డు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా.. జీ ఎమ్



**మందమర్రి డిసెంబర్ 3. అన్ని దార న్యూస్. :**మందమర్రి ఏరియా లో ని, స్థానిక సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ వద్ద కల మనోవికాస్ స్కూల్లో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధి గా.. జి.ఎం జి.దేవేందర్ హాజరయ్యారు.డిసెంబర్ 3 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా... నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ... అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని, దివ్యాంగుల పిల్లలతో ఇక్క జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఎంతో ఓపికతో ఎంతో శ్రమకు ఓర్చి, ఇలాంటి పిల్లలకు చదువు చెప్పడం, కొన్ని పనులలో నేర్పరులనుగా చేయడం,ఇక్కడ వారికి శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు, ఆయాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. దివ్యాంగులు చాలా శక్తివంతమైన వారిని, వారిలో ఏదో తెలియని శక్తి దాగి ఉందని దానిని వెలికి తీసి ప్రోత్సహించాలని ఆయన సూచించారు. అలాగే మనోవికాస్ స్కూల్ పిల్లలకు మన సింగరేణి ఉద్యోగులు కూడా సహకరిస్తున్నరని, ఇంకా ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయపడుతున్న అందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆటల పోటీల లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మందమర్రి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ, సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డి.వై పి.ఎం,.ఎం.డి ఆసిఫ్,శ్రీమతి టి. సురేఖ, (మనోవికాస్ స్పెషల్ స్కూల్ మందమర్రి ఇంచార్జ్), టి.రాజలింగు,(పేరెంట్స్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మందమర్రి), తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మలిదశ ఉద్యమ చరిత్రలో మరువలేము నిన్ను



### టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** తెలంగాణ మలిదశ తొలి అమరుడు శ్రీకాంత్ ఆచారి వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో ఘనంగా బి ఆర్ ఎస్ నాయకులు నివాళులు అర్పించారు ఈ కా ర్యక్రమంలో గట్టు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఒక మరుపురాని వ్యక్తి శ్రీకాంతాచారి అని, మలిదశ ఉద్యమ చరిత్రలో ఆయన మరణం తెలంగాణ ప్రజలకు మరువలేనిదని అన్నారు.

ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్ , నందిమల్ల అశోక్, కంచె రవి, స్టార్ రహీమ్, తిరుమల్ , నాగన్న యాదవ్ జాతృనాయక్, సూర్య వంశం గిరి, చిట్యాల రాము సయ్యద్ జామీల్, మంద రాము జె.శ్రీను, వజ్రాల రమేష్, తోటశ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు అందజేసిన యమ్ ఎల్ ఏ



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన దివ్యాంగ విజేతలకు బహుమతులను వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి వనపర్తి జిల్లా కేంద్రంలో అందజేశారు. తమకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం ఈ రకంగా సన్మానించడం ఆనందంగా ఉందని విజేతగా బహుమతి అందుకున్న శ్రీశైలం మాట్లాడు ప్రత్యేకంగా వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# బదిలీపై వెళుతున్న స్టోర్ ఎస్.ఈ.కి ఘన సన్మానం



**మందమర్రి మండలం డిసెంబర్ 3. (అగ్ని ధార న్యూస్.):** మందమర్రి ఏరియా స్టోర్ ఎస్.ఈ గ విధులు నిర్వర్తించి,బదిలీపై వెళ్తున్న పైడిశ్వర్ ని, మంగళవారం మందమర్రి లోని జీ.ఎం కార్యాలయంలో,ఏరియ సింగరేణి అధికారులు,ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ జి.దేవేందర్, మందమర్రి ఏరియాలో పైడీశ్వర్,చేసిన సేవలను కొనియాడారు. మందమర్రి ఏరియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి

**మందమర్రి. డిసెంబర్ 3. అగ్ని ధార న్యూస్.:**సింగరేణి ఎండి,ఎన్. బలరాం 16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీయాలి.ఉత్పత్తిలో నాణ్యత, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి.

ఏరియా జీ.ఎంలకు, సీఎండీ,ఎన్.బలరామ్ ఆదేశాలు.సింగరేణి భవన్, 3-12-2024 నుండి,పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని,సింగరేణితో ఒప్పందం ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరిపడా బొగ్గును సరఫరా చేసేందుకు వీలుగా.. రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి,రవాణా చేయాలని ఛైర్మన్,ఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు.బొగ్గు ఉత్పత్తి సాధనకు వీలుగా రోజుకు,16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో.. మిగిలి ఉన్న 120 రోజుల్లో ప్రతీ నిమిషం విలువైనదని,ఉత్పత్తి లక్ష్య సాధనకు అన్ని ఏరియాలు సమష్టిగా కృషి చేయాలన్నారు.

మంగళవారం అన్ని ఏరియాల జీ.ఎంలతో, ఉత్పత్తిపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గనులలో ప్రతీ నిమిషం ఉత్పత్తికి కీలకమైనదని, ఆలస్యంగా ఉత్పత్తి కార్యకలాపాలు జరగకుండా..ప్రతీ గని మేనేజర్,ప్రాజెక్టు అధికారి చొరవ తీసుకోవాలన్నారు. ఉదయం 7 గంటల వరకు,అందరు అధికారులు గనుల వద్దకు చేరుకుని కార్మికులకు దిశా నిర్దేశం చేయాలని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ.. విధిగా 8 గంటల పాటు పనిచేసేలా చూడాలని,క్రమశిక్షణ పాటించకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కంపెనీ యంత్రాల పనితీరును మెరుగుపరచాలని,కనీసం 18 గంటలు వినియోగించేలా చూడాలన్నారు.అదే సమయంలో ఉత్పత్తి సాధనలో నాణ్యతకు, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడం ద్వారా సింగరేణి వినియోగదారులను కాపాడుకోగలమని,పోటీ మార్కెట్లో నిలదొక్కుకోగలమన్నారు. స్వీయ రక్షణ కు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, తద్వారా ప్రమాదాలను నివారించవచ్చున్నారు. నూతన ప్రాజెక్టులైన కొత్తగూడెంలోని,వీకే ఓసీ, ఇల్లందులోని రోంపేడు ఓసీలో వచ్చే మూడు నెలల్లో..ఉత్పత్తి ప్రారంభమయ్యేలా చూడాలన్నారు.అదే సమయంలో ఒడిశా నైనీ బ్లాక్లో చెట్ల గణన కొంత పూర్తయిన నేపథ్యంలో.. బొగ్గు ఉత్పత్తితో ముడిపడిన ఇతర కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని,ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు,వేంకటేశ్వరరెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) డి.రవిప్రసాద్,కార్పోరేట్ జీఎంలు,ఏరియా జీఎంలు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ




**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):**ఆమనగల్లు పట్టణంలోని అయ్యప్పకొండ వద్ద ఏలే శివ నరేష్ స్వామి అయ్యప్పస్వామి మహ పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎంతో భక్తి శ్రద్ధలతో, భజన కార్యక్రమలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు గురుస్వామి తల్లోజు ఆచారి మరియు ఆధ్యాత్మిక గురువులు శివనంద స్వామి గురువు విచ్చేసి స్వాములకు, భక్తులకు ఆధ్యాత్మిక సందే సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, హనుమాన్ స్వాములు, శివ స్వాములు మరియు సన్నిదానం స్వాములు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం బందించడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఆమనగల్లు పట్టణంలో మేడిగడ్డ తాండ కు చెందిన అనిత కు మంజూరైన 60.000/– వేల రూపాయలు సీఎం సహాయ నిధి చెక్కును బాధితురాలి తరపున గ్రామస్థుడు అయిన విజయ్ రాథోడ్ కు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ, ప్రజాల ఆరోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారన్నారు. నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా అనేక సంక్షేమాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, పార్టీ అధ్యక్షుడు జగన్, బిచ్య నాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, కేఎన్ఆర్ వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబా, కృష్ణ, అలీం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఆమనగల్లు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం




**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** నేడు ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం. ఆమనగల్లు పట్టణంలోని శ్రీ లక్ష్మి గార్డెన్లో ఉదయం 9:30 గంటలకు ఉంటుందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ మిట్టపల్లి అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మిట్టపల్లి అంజయ్య అగ్నిధార న్యూస్ తో మాట్లాడుతూ ఆమనగల్లు ఏఎంసీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి అమనగల్లు, మాడుగుల, కడ్తాల్, తలకొండపల్లి మండలాల రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# దళితబంధు యూనిట్లను విడుదల చేయాలి

**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** మంగళ వారం ఆమనగల్లు మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు దళిత సంఘాల నాయకులతో కలిసి ఆమనగల్లు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల జీవితాలను గొప్పగా మార్చాలనే ఉద్దేశ్యంతో కేసీఆర్ దళిత బంధు అనే పథకాన్ని రూపొందించారు. దళిత బంధు పథకం వల్ల వర్కర్లుగా పనిచేసిన నేడు యాజమానులు అయ్యారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, గత సంవత్సరం ఎన్నికల కోడ్ సందర్భంగా విడుదలైన దళిత బంధు యూనిట్లకు నిధులు వెంటనే విడుదల చేయాలని దళిత బంధు పథకాన్ని కొనసాగించాలని ఆమనగల్లు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా" పత్యనాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ వస్పుల సాయులు, సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరమళ్ళ సుభాష్, మున్సిపాలిటీ బిఆర్ఎస్ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లండం యాదయ్య, వస్పుల రంజిత్, కాలే విక్రమ్, దేవేందర్, మహేష్, గణేష్ నాయక్,ధార యాదయ్య, భీంజి నాయక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తుల దాహం తీర్చిన ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** :మాడుగుల మండలం లోని గుడి తండా గ్రామపంచాయతీ పరిధిలోని 5 వ, వార్డ్ లో కాలనీ వాసులు మంచి నీటి సమస్య తో ఇబ్బంది అవుతుంది అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భట్టు కిషన్ రెడ్డి,స్థానిక మాజీ సర్పంచ్ స్వప్న సురేష్ కి తెలియజేయడం జరిగింది. ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడం వలన వెంటనే స్పందించినఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఎస్ డి ఎఫ్ నిధుల నుండి నూతన బోర్ మోటార్ ను మంజూరు చేయడం జరిగింది. కొత్త మోటర్ ను బిగించడం జరిగింది ఈ కార్యక్రమంలో, మాజీ జెడ్పీటిసి ప్రభాకర్ రెడ్డి , మాడుగుల మండల్ మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి,విజయ డైరీ చైర్మన్ సాయి రెడ్డి ,మాజీ సభ్యుడు తిరుపతి నాయక్ , బుజ్జి , నరియా నాయక్ ,వారితో పాటుగా గ్రామంలో యువకులు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు మహిళా సంఘాలు పాల్గొనడం జరిగిది.

# ఘనంగా పెద్దపల్లిలో టీటీడీ భవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు



**అగ్నిధార న్యూస్ పెద్దపల్లి** తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 11న గీతా జయంతిని పురస్కరించుకొని పలు జిల్లాల్లో భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలను నిర్వహించడం జరుగుతుంది అందులో భాగంగానే మంగళవారం పెద్దపల్లి అరబిందో హైస్కూల్లో భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించడం జరిగిందని టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్యులు పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ మెంగనీ చంద్రశేఖర్ మాట్లాడుతూ చిన్నతనం నుండి భక్తి భావం పెంపొందించాలని ఆరవ అధ్యాయం ఆత్మసంయమయోగం 6.7 స్లోకాలను ఈ సంవత్సరం ఆరు ఏడు తరగతులు ఒక విభాగం 8.9 తరగతులు రెండవ విభాగంగా భవద్గీతలోనే 700 శ్లోకాలకు 18 సంవత్సరాలు లోపు వయసు వారికి ఒక విభాగం 18 సంవత్సరాలు పైబడిన వారికి రెండవ విభాగం ఏర్పాటు చేసి ప్రథమ బహుమతి వెయ్యి రూపాయలు ద్వితీయ బహుమతి 750 రూపాయలు తృతీయ బహుమతి 500 రూపాయలు అందిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం తరపున గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలను అందివ్వడం జరిగిందని చంద్రశేఖర్ తెలిపినారు సీనియర్స్ విభాగంలో ఇండియన్ మిషన్ సెకండరీ స్కూల్ బి సహస్ర 9వ తరగతి విద్యార్థిని ఫస్ట్ ప్రైజ్ ఆల్ ఫోర్ స్కూల్ విద్యార్థిని జే హర్షవర్ధని 8వ తరగతి విద్యార్థిని సెకండ్ ప్రైస్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ జి శివమయి థర్డ్ ప్రైస్ జూనియర్స్ విభాగం ఆల్ ఫోర్స్ విద్యార్థిని చెవుల రిశ్వీత సెవెంత్ క్లాస్ ఫస్ట్ ప్రైస్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ సిక్స్త్ క్లాస్ శ్రీ నిత్య సెకండ్ ప్రైజ్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ సిక్స్త్ క్లాస్ ఎం వర్షిని థర్డ్ ప్రైస్ అలాగే కన్సోలేషన్ బహుమతులు అరబిందో స్కూల్ సంజు శ్రీ ఆల్ ఫోర్స్ స్కూల్ మన్విత వాణి స్కూల్ వి సహస్ర సిక్స్త్ క్లాస్ చల్ల లక్ష్మి నారాయణ విజ్ఞాన్ స్కూల్ నలుగురికి కన్సోలేషన్ బహుమతులు మిగతా వారందరికీ గెలుపొందిన ప్రతి ఒక్కరికి తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమం తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కరీంనగర్ వరంగల్ జిల్లాల కార్యనిర్వహణ అధికారి రామిరెడ్డి కృష్ణమూర్తి ఈ కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లాకు అందించడమే కాక అన్నింటికి ముందుండి కార్యక్రమాన్ని నిర్వహించడంలో ముఖ్య భూమిక పోషించడం జరిగింది గెలుపొందిన వారందరికీ ప్రైజ్ మనీ కృష్ణమూర్తి చేతుల మీదుగా అందించడం జరిగిందని చంద్రశేఖర్ తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో ధర్మాచార్యులు కేశెట్టి వీరన్న మానకొండూరు మండల్ నేరెళ్ల సదయ్య కాల్వ శ్రీరాంపూర్ మండల్ రామ్మోహన్ రావు బసంత్ నగర్ గొల్ల మానస కాలనీ పిట్టల స్వరూప ధర్మారం మండల్ బి అంజలి గోదావరిఖని ధర్మాచార్యులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహణలో తమ వంతు నిర్వహించడం జరిగింది అలాగే న్యాయ నిర్ణయితలుగా ఎలాంకి వైకుంఠం రాచర్ల వసంతం రామ్మోహన్రావు బి అంజలి రాచర్ల ఉదయలక్ష్మి న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించారు అలాగే ఈ కార్యక్రమ నిర్వహణకు శ్రీ అరబిందో కాకతీయ సెకండరీ స్కూల్ పెద్దపల్లి వారు రేగులపాటి వెంకటరమణ రావు మనీ దంపతులు వారి యొక్క స్కూలును కార్యక్రమ నిర్వహనకు అందించి షామియానా టెంటు స్కూల్ తరపున అన్ని విధాల సౌకర్యాలు కల్పించి వారి స్కూల్ హెడ్మాస్టర్ సుధాకర్ స్కూలు బృందంచే అన్ని విధాల సహకారాలు అందించినందుకు వారికి వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు శ్రీ వేంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలు ప్రసాదించాలని అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి శ్రీనివాసుని కృపాకటాక్షాలు ఉండాలని నిర్వాహకులు మెంగని చంద్రశేఖర్ తెలియజేశారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆశాదీప్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలో కేతమల్ల నిరంజన్ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆశాదీప్ రెడ్డి కుటుంబానికి తాగాడ సానుభూతి తెలుపుతూ, మృతుడి కుటుంబానికి 5000వేల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరశురాములు, ఈదమయ్య, సాయిబాబా, బాలకృష్ణ, మహేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘనికి 51000 వేలు సహాయం

### రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండల కేంద్రంలో భగత్ సింగ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘానికి జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ 51000/ వేల రూపాయల ఆర్థిక సహాయం అందించింది. సంఘం ఆధ్వర్యంలో త్వరలో నిర్మాణం కాబోతున్న భవనము మరియు భవన ఆవరణలో భగత్ సింగ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని గాను 51000 రూపాయలను మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్, ట్రస్ట్ చైర్మెన్ జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా కమిటీ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రొళ్ళ రాఘవేందర్, కానుగుల లక్ష్మయ్య, సత్యం, శివ, మహేందర్, జంగయ్య, వెంకటేష్, శ్రీను, మురళి, శంకరయ్య, మహేష్, నరసింహ, మహేష్, నాయకులు డైరెక్టర్ లాయక్ ఆలీ, మంగళపల్లి నరసింహ, మధు, జంగయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్లో ఘనంగా శ్రీకాంతచారి 15వ వర్ధంతి వేడుకలు

### మాజీ జడ్పీ టీసీ దశరథ్ నాయక్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలిప్రాణత్యాగం చేసిన కాసోజు శ్రీకాంతా చారి 15వ వర్ధంతి వేడుకలు కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాంత్ చారి తొలి ప్రాణ త్యాగమే రాష్ట్ర ఏర్పాటుకు పునాది పడిందని తెలిపారు. రాష్ట్రం కోసం తన నిండు ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి శ్రీకాంత్ చారి అని తెలిపారు. అలాంటి త్యాగమూర్తి కి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, నాయకులు నరసింహ, లక్ష్మణాచారి, శ్రీను నాయక్, పాండు నాయక్, రామచంద్రయ్య, మహేష్, వెంకటేష్, అంజి, శ్రీను, కృష్ణ కుమార్, పాండు, దేవా, మల్లేష్, వెంకటేష్, సూర్య, బన్సీ, యాదయ్య, కిషన్, నాగేష్, రాజేష్ , సక్రు ,జగన్, వినోద్, శ్రీకాంత్ ,టిల్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఇరుముడి పడిపూజ లో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ,ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించిన బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజ శాంతికి దోహదపడతాయని ప్రతి ఒక్కరు దైవ చింతనను కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు శేఖర్ రెడ్డి స్వామి,రవి స్వామి,శేఖర్ స్వామి,సురేష్ రెడ్డి స్వామి,వినయ్ స్వామి,లాల్ కుమార్,వెంకటేష్ స్వామి,మహేష్ స్వామి,కార్తీక స్వామి,అంతారం శ్రీను స్వామి,జంగిలి స్వామి మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఇరుముడి పడిపూజ లో పాల్గొన్న డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ,ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజ శాంతికి దోహదపడతాయని ప్రతి ఒక్కరు దైవ చింతనను కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



### విజయ డైరీ చైర్మన్ కంకల శ్రీశైలం

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామం లోని పివి నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజయ డైరీ చైర్మన్ కంకల శ్రీశైలం తెలిపారు. పశు వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి రాజేంద్రనగర్ వెటర్నరీ కాలేజ్ ప్రొఫెసర్స్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, పశు వైద్య మండల అధికారి నాగరాజు, ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పశువులు ఎలాంటి అనారోగ్యాలతో ఇబ్బందులు పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, విజయ డైరీ వైస్ చైర్మన్ రామచంద్రయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, విజయ డైరీ మాజీ చైర్మన్ పురం రాంరెడ్డి,రైతులు ఓర్స రాములు, గిరిధర్ రెడ్డి,జగన్మోహన్ రెడ్డి,శ్రీశైలం,చంద్రమౌళి,అర్జునయ్య గౌడ్,ఆవ శ్రీను, ఐలెన్, శ్రీశైలం,రైతులు పశు వైద్య డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com